

# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 27, మే 2024 | 16 పేజీలు


## సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి సమస్యలను పరిష్కరించాలి

2 లో..

### మావోయిస్టు సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్





*జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి, ప్రభాతవార్త :*

గత ప్రభుత్వాలు సింగరేణి కార్మికులను ద్రోహం తలపెట్టి, కార్మికుల జీవితాలలో చెలగాటం ఆడుతూ కార్మికుల జీవిత భద్రత లేకుండా చేశారని, లాభాల కోసం సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి పెంచడానికి శ్రద్ధ చూపుతూ కార్మికుల మనుగడపై శ్రద్ధ పెట్టకుండా నిర్లక్ష్యం చేసిందని, దీంతో కార్మికుల సింగరేణి ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీకి



2 లో..




# ఉప పోరుకు సర్వం సిద్ధం


| జిల్లా | పోలింగ్ స్టేషన్లు | బ్యాలెట్ బాక్సులు | మొత్తం ఓటర్లు |
|---|---|---|---|
| సిద్ధిపేట | 05 | 06 | 4,679 |
| జనగామ | 27 | 34 | 23,419 |
| హనుమకొండ | 67 | 110 | 43,729 |
| వరంగల్ | 59 | 51 | 43,812 |
| మహబూబాబాద్ | 36 | 58 | 34,833 |
| ములుగు | 17 | 17 | 10,306 |
| భూపాలపల్లి | 16 | 20 | 12,535 |
| మొత్తం | 227 | 296 | 1,73,413 |

- నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్
- ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు
- ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,73,423 మంది ఓటర్లు
- 628 మంది పోలింగ్ సిబ్బంది
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- జూన్ 5న ఓట్ల లెక్కింపు

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

ఖమ్మం-వరంగల్-నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. సోమవారం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ ఉప ఎన్నికకు పోలింగ్ జరగనుంది. ఖమ్మం-వరంగల్-నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 4,63,839 మంది పట్టభద్రులు ఉన్నారు. ఈ క్రమంలో ఎలక్షన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న వారికి ఎడమ చేతి చూపుడు వేలుకు సిరా గుర్తు అలాగే ఉంది. అయితే ఈ క్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎడమ చేయి మధ్య వేలికి సిరా గుర్తు వేయాలని ఈసీ పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,73,413 మంది పట్టభద్రుల ఓటర్లు ఉన్నారు. బ్యాలెట్ పద్ధతిలో జరిగే ఈ ఎన్నికలో ఉమ్మడి జిల్లాలో మొత్తం 227 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకు 296 బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు. 271 మంది పీవోలు, 271 మంది అసిస్టెంట్ పీవోలు, 314మంది ఓపీవోలతో కలిసి మొత్తం 628 మంది

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త సారథి ఎవరు?



- టిపిసిసి పదవి ఎవరికి దక్కనుందో?
- కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులు ఎవరి పైనా?

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుని పదవీ బాధ్యతల నుంచి సిఎం అనుముల రేవంత్ రెడ్డి నిష్క్రమించే అవకాశం ఉందని పార్టీలో చర్చ సాగుతోంది. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన కోసం ఇకపై కేవలం పరిపాలనా సంబంధిత విషయాలపై ఎక్కువ దృష్టి పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఖాళీ అయేనయ పదవిని ఆకాంక్షిసూనత అరడజను పైగా సీనియర్ నేతలు ఆశావాహులుగా ఎదురు చూస్తున్నారు. ముందుగా డిప్యూటీ సిఎంగా ఉన్న భట్టి విక్రమార్క కూడా టిపిసిసి ఛీఫ్ రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో

2 లో..






## ఖరీఫ్‌కు పొంచివున్న నకిలీల బెడద

8 లో..



### ఏటా మోసపోతున్న రైతులు పలితమివ్వని కట్టడి చర్యలు

*పరకాల-ప్రభాతవార్త:*

అడ్డదారులు తొక్కైన సరే లాభాలు గడించాలనే విధానాలనే పక్కాగా అమలు చేసే వ్యాపారస్తులు, అన్నం పెట్టే రైతుల పట్ల అదే సూత్రాన్ని అవలంభిస్తున్నారు. అక్రమదందాలను అరికట్టేందుకు సంబంధిత అధికారులు చేస్తున్న కట్టడి చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు. దాంతో

# ఉప పోరుకు సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి :**

సిబ్బంది ఎన్నికల్లో విధులు నిర్వర్తించనున్నారు.

**జంబో బ్యాలెట్ బాక్సులు..**

ఈ ఎన్నికల్లో 52 మంది పోటీలో ఉన్నారు. దీంతో పెద్ద బ్యాలెట్ పేపర్లు ముద్రించారు. ఇందుకోసం జంబో బ్యాలెట్ బాక్సులను ఉపయోగిస్తున్నారు. ఆయా జిల్లాల అవసరం మేరకు జంబో బ్యాలెట్ బాక్సులు సమకూర్చారు. ఈ బ్యాలెట్ బాక్సులు తీసుకెళ్లేలా బస్సుల లోపలి భాగాన్ని మార్పులు చేశారు.



**ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జనగామ, ములుగు, సిద్దిపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యేక సీఎల్



ఇవ్వాలని ఎన్నికల అధికారులు స్పష్టంచేశారు. ఈ పోరులో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున తీన్మార్ మల్లన్న, బీజేపీ నుంచి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. అయితే గతేడాది డిసెంబర్‌లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో జనగామ ఎమ్మెల్యేగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి



గెలుపొందారు. దీంతో ఆయన తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో పట్టభద్రుల ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఈ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోటీ రసవత్తరంగా మారింది.

**వరంగల్ జిల్లాలో 43,812 ఓటర్లు**

వరంగల్ జిల్లాలోని మొత్తం 43,812 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఇందులో 27,038 మంది పురుషులు,



16,774 మంది స్త్రీలు ఉన్నారని అన్నారు. అందులో 27,038 మంది పురుషులు, 16,774 మంది స్త్రీలు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా 11 రూట్లు, 23 లోకేషన్లు, 59 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు. వరంగల్ మండలంలో 21, ఖిలా వరంగల్‌లో 10, గీసుకొండలో 4, సంగెంలో 3, నర్సంపేటలో 5, నెక్కొండ. పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట, ఖానాపూర్, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండల్లాలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 3,025 మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. ఎన్నికలకు అవసరమైన పోలీస్, ఇతర సిబ్బందిని నియమించారు. వీరికి కావల్సిన అన్ని సౌకర్యాలు పూర్తిచేశారు. జూన్ 5వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**

పుట్టగతులు లేకుండా చేశారని సీపీఐ(మావోయిస్టు) సింగరేణి కోల్‌బెల్ట్ కమిటీ కార్యదర్శి ప్రభాత్ ఆదివారం పత్రికలకు పంపిన లేఖలో పేర్కొన్నారు. నూతన ప్రభుత్వ సీఎం రేవంత్‌రెడ్డి సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే గత ప్రభుత్వాల మాదిరిగానే మీరు కూడా సింగరేణి కార్మికులకు ద్రోహం తలపెడితే మూల్యం చెల్లించుకోకతప్పదని వ్యాఖ్యానించారు. అదేవిధంగా ఆ లేఖ ద్వారా పలు డిమాండ్‌లను విడుదల చేశారు. సింగరేణిని ప్రైవేటీకరించకుండా చర్యలు చేపట్టాలని, తెలంగాణలోని బొగ్గు బ్లాక్‌ల ప్రైవేటీకరణను రద్దు చేయాలని, సింగరేణి సంస్థలకే అప్పగించాలని, సింగరేణి తెలంగాణ ప్రజల హక్కు అని, సింగరేణికి ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన రూ.25వేల కోట్లు వెంటనే వసూలు చేసి సింగరేణి ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేయాలని, ఓపెన్ కాస్టులను రద్దు చేసి భూగర్భ గనులను ప్రోత్సహించాలని, కాంట్రాక్ట్ సిస్టం రద్దు చేసి, సింగరేణి యాజమాన్యమే కార్మికులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎంప్లాయ్‌మెంట్‌ను పునరుద్ధరించాలని, వారసత్వ ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని, వారసత్వ ఉద్యోగులను బిడ్డలకు, కోడుకులకు ఇవ్వాలని, కారుణ్యం నియామకలలో అవినీతిని అరికట్టాలని, బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు అవినీతియే ఉందని, సింగరేణి క్వార్టర్స్‌ను నిర్మించి కార్మికులకు కేటాయించాలని, పాత వాటిని మరమ్మత్తులు చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులను, ఔట్ సోర్సింగ్ కార్మికులను, క్యాజువల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, రూ.25లక్షల హెల్త్‌కార్డు ఇవ్వాలని, 2004 చర్చల కాలంలో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో డిస్మిస్ కార్మికులను కొద్ది మందిని తీసుకోవడం జరిగిందని ఆ తరువాత హెలిక్యాప్టర్ ప్రమాదంలో ముఖ్యమంత్రి మరణించడంతో ఆ ప్రక్రియ నిలివేశారని, ఆ ప్రక్రియను మళ్లీ కొనసాగిస్తూ డిస్మిస్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వ్యాఖ్యానించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 350 గజాల స్థలం, రూ.25లక్షల వడ్డీ లేని రుణం, ఇన్కంటాక్స్ రద్దు చేయాలని, తదితర డిమాండ్‌లను చేశారు. ఓపెన్ కాస్టులతో సింగరేణి ప్రాంతం వల్లకాడుగా మారుతూ సంఘటిత రంగాన్ని తగ్గిస్తూ భూగర్భ గనులు మూతపడడంతో కార్మికులు వలస పోతున్నారని, ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఆపివేసి, ఓపెన్ కాస్టులను రద్దు చేసి, భూగర్భ గనులను తవ్వడంతో పాటు నియమకాలను పెంచి, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల లాగానే మీ ప్రభుత్వం చేస్తే మూల్యం చెల్లించుకోకతప్పదని ఆ లేఖలో పేర్కొన్నారు.

## కమాన్ పూర్ వద్ద ప్రమాదవశాత్తు అనంతారం గ్రామ యువకుడు మృతి

***ఇల్లంతకుంట, మే 26, ప్రభాతవార్త :***

ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందని యువకుడు కరీంనగర్ దగ్గరలోని కమాన్పూర్ వద్ద ప్రమాదవశాత్తు ఆదివారం రోజున మధ్యాహ్నం మరణించాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జక్కుల రాజశేఖర్ అనే యువకఉడు కరీంనగర్ పట్టణములోని లైఫ్ లైన్ ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్నాడు. ఆదివారం రోజున హాస్పిటల్‌లో ఉద్యో నిమిత్తం కరీంనగర్ వెళుతుండగా కమాన్పూర్ వద్ద ప్రమాదవశాత్తు టూ వీలర్ వాహనంపై నుండి పడిపోయి అక్కడికక్కడే మరణించాదని గ్రామస్తులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు గ్రామస్తుల ద్వారా తెలిసింది. ఇంటి నుంచి వెళ్లిన తమ కొడుకు ప్రమాదంలో మరణించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సంఘటన పట్ల గ్రామస్తులు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలుబుచ్చారు. మృతునికి సంవత్సర క్రితమే వివాహం జరిగిందని తెలిపారు.

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త సారధి ఎవరు?

**మొదటి పేజీ తరువాయి :**

కర్నాటక ఎన్నికల్లో ముఖ్యమంత్రి పదవి సిద్ధరామయ్యకు కేటాయించే తరుణంలో డిప్యూటీ సిఎంతో పాటు కర్నాటక అధ్యక్షుని పదవి బాధ్యతలు కూడా డికె శివ కుమార్‌కు కేటాయించిన సందర్భాన్ని కొంతమంది నేతలు గుర్తు చేస్తున్నారు. కాగా ఈ పదవిపై చాలా రోజులుగా జగ్గారెడ్డి కూడా గంపెడు ఆశలు పెట్టుకున్నారని ఆయన ఇప్పటికే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన తరుణంలోనైనా పార్టీ బాధ్యతలు కేటాయించాలని ఆశగా ఉన్నారని, అందులో భాగంగానే ఈ అధ్యక్ష పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈ జాబితాలో వినిపిస్తున్న మరో పేరు పొన్నం ప్రభాకర్. ఈయనకు ప్రస్తుతం తెలంగాణ క్యాబినేట్‌లో స్థానం కల్పించారు. అయితే తాను స్టూడెంట్ యూనియన్ లీడర్‌గా ఉన్నప్పటి నుంచే ఈ పార్టీని నమ్ముకుని పని చేస్తున్నానని అందుకే అధ్యక్ష పదవి బాధ్యతలు కేటాయిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని అధిష్ఠానికి తెలిపినట్టు సమాచారం. ఇలా కాకుండా బిసి, ఎస్సీ సామాజిక వర్గానికి ఈ పదవి ఇవ్వాలని అధిష్ఠానం ఆలోచిస్తే మధుయాష్కి గౌడ్ పేరు కూడా బలంగా వినిపిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్‌తో పాటు ఏఐసిసి సెక్రటరి సంపత్‌కుమార్ కూడా ఈ పదవి కోసం ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పైగా బిసిలకు కాంగ్రెస్ పెద్దపీట వేస్తామని తాముఅధికారంలోకి వచ్చిన వెంటనే బిసి కుల గణన చేస్తామని చెప్పిన మాటపై కట్టుబడి ఉండేందుకు ఈ పదవి బిసి నాయకుడికి ఇచ్చే ఆలోచనలో కూడా ఉన్నట్లు సమాచారం. అయితే ఇలా ఎవరికి వారే కీలక నేతలు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్ష పదవిపై ఆశలు పెట్టుకోవడంతో ఈ సీటు ఎవరిని వరిస్తుంది, అధిష్ఠానం ఆశీస్సులు ఎవరికి దక్కుతాయో అన్న ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది. జూన్ 4న లోకసభ ఎన్నికల ఫలితాల తర్వాత దీనిపై కాంగ్రెస్ అధిష్ఠానం ఒక నిర్ణయం తీసుకుని స్పష్టమైన ప్రకటన వెలువరించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. మరోవైపు గిరిజన మహిళా నేతగా ఉన్న సీతక్క వైపు రేవంత్ రెడ్డి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. సీతక్కకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మన్ననలను సంపాదించుకున్న సీతక్కకు టిపిసిసి అప్పగిస్తే ఆ పదవి ఆశిస్తున్న మిగతా నేల నుంచి కుడా వ్యతిరేకత ఉండదని అధిష్ఠానం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎంతోమంది నేతలు క్యూలో ఉండగా వివాద రహితురాలిగా ఉన్న సీతక్కకు ఇస్తే మిగతా నేతలందరూ కూడా పెద్దగా అడ్డు చెప్పే అవకాశం ఉండదని భావిస్తున్నారు. అంతేకాక సీతక్క కూడా అనుభవంతో పాటు సమర్థవంతంగా పదవికి న్యాయం చేయగలరే నమ్మకం పార్టీలో ఉందని తెలుస్తోంది.

## ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**- ప్రిన్సిపాల్ ఎల్. స్వాతి**

***చొప్పదండి (ప్రభాతవార్త):***

సాంఘిక సంక్షేమశాఖ గురుకుల సొసైటి పరిధిలోని నాన్ సిఒఇ విద్యాలయాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి జూనియర్‌ఇంటర్‌లో మిగిలిపోయిన సీట్ల భర్తికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చొప్పదండి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. పదవతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31 వరకు గురుకుల సొసైటి వెబ్‌సైట్‌ను సంప్రదించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎంపిసి, బైపిసి, ఎంఇసి, సిఇసి, హెచ్ఇసి ఒకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము క్రింద ఆన్‌లైన్‌లో వంద రూపాయలు చెల్లించాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.

## దోస్త్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన స్నేహితులు

***ఇల్లంతకుంట, మే 26, ప్రభాతవార్త :***

ఇల్లంతకుంట మండలంలోని రామాజీపేట గ్రామ పెండెల రవి కుటుంబానికి అతని దోస్తులు ఆదివారం రోజున 33 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేవారు. పెండల రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతడు పెద్ద లింగాపురం జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 2004-05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్నాడు. రవి బడి దోస్తులు పెద్ద లింగాపురం గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుడిసెల జితేందర్ గౌడ్ పయ్యావుల జనార్ధన్ ఎర్రబాబు పసుల శ్రీశైలం బోప్ప కార్తీక్, కోళ్లపురం మహేష్ కుంటం రవి తూముల దేవరాజ్ కొమురయ్య బసవరాజు రాజు తదితరులు 33 వేల జమ చేసి మృతిని భార్యకు అందజేశారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలోని పలువురు బడి దోస్తులను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు మండలంలో ఒకరిని చూసి మరొకరు వివిధ గ్రామాల్లో బడి దోస్తుల సహాయ సహకారాలు తమ తోటి దోస్తు కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తున్నారు.

# మిర్యాలగూడ వాసి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

*మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త*

అమెరికా ఈస్ట్ కోస్ట్ యూనివర్సిటీ(న్యూయార్క్) అధ్వర్యంలో మీడియా, కమ్యూనికేషన్ రంగాల్లో కృషి చేసిన జరల్నిస్ట్,రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ పూర్వ ప్రజా సంబంధాల అధికారి వాకిటి మధుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈ అవార్డు హైద్రాబాద్ తాజ్ డక్కన్ హోటల్‌లో జరిగిన యూనివర్సిటీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమలశాఖమంత్రి శ్రీధర్‌బాబు అందజేశారు. మధు గతంలో జర్నలిస్ట్‌గా, అకాశవాణిలో సహాయ కార్యక్రమాల నిర్వాహకుడిగా, హైద్రాబాద్‌దూరదర్శన్‌లో న్యూస్ రీడర్‌గా, ఫిల్మ్‌సెన్సార్‌బోర్డు సభ్యునిగా, ఎఫ్‌డిసిలో స్క్రిప్ట్ రైటర్‌గా పనిచేశారు. గతంలో ప్రజాసంబంధాలపైరెండు పుస్తకాలను రచించారు. ప్రస్తుతం వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ స.్యుడిగా,



భారత ప్రజా సం బంధాల సొసైటీ జాతీ యస ˇభ్యునిగా పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మిస్ అసియా ఇంటర్నేషనల్ రష్మిఠాకూర్, యూ నివర్సిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానాన్ని మించిన అనందం మరొకటి లేదు

*మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త*

అన్నదానాన్ని మించిన అనందం మరొకటి లేదని లైన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ప్రోగ్రాం చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్ అన్నారు.అదివారం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌లో అల్పాహార విందును ప్రారంభించి అయన మాట్లాడుతూ ఈ హాస్పిటల్‌లో అల్పాహార విందు కార్యక్రమం చేపట్టి 568 రోజులు అవుతుందన్నారు. క్లబ్‌లో సభ్యులు పుట్టిన, వివాహ దినోత్సవ రోజులు జరుపుకునేసభ్యులు దాతృత్వంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెయిన్‌క్లబ్ ద్వారా లయన్ మోప ాన్‌రావు-ప్రమీల 41 పెళ్లి రోజు సందర్భంగా ఈ అల్పాహార కార్యక్రమాన్ని



# నేటి పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

*నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త*

ఈనెల 27న జరిగే ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమె ్మల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఆదివారం పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామాగ్రితో చేరుకున్నారు. స్తానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 3 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 12 మంది పోలింగ్ సిబ్బంది, 15 మంది పోలీస్ సిబ ్బందిని నియమించారు. ఎన్నికల సందర్భంగా 144వ సెక్షన్ అమలు చేస్తున్నారు. 488 పోలింగ్ కేంద్రంలో 760, 489 పోలింగ్ కేం ద్రంలో 775, 490 పోలిం గ్‌కం్ర దంలో755మందిఓటు హక్కువిని యోగించుకోనున్నారు.అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సెక్టోరియల్ అధికారి శ్రీదేవి, డిప్యూటి తహసిల్దార్ మౌనిక, ఆర్ఐ నర్సయ్య, బిఎల్‌వో బెల్లంకొండసరిత తదితరులు పోలింగ్ సామాగ్రిని తీసుకొని భద్రపరిచి కావలసిన ఏర్పాట్లు పర్యవేక్షించారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధం

**పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకుసర్వంసిద్ధం**

**- నేడు ఓటు వేయనున్న 13,160 మంది పట్టభద్రులు**

**- నియోజకవర్గంలో ఓటు వేసేందుకు 9 పోలింగ్ కేంద్రాలు, 18 పోలింగ్ బూత్‌లు**

*హుజూర్‌నగర్‌టౌన్ మే 26 ప్రభాతవార్త*

ఉమ ్మడి ఖమ్మం, వరంగల్, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమె ్మల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. నియోజకవర్గవ్యాప్తంగా 13,160 మంది పట్టభద్రులు ఈ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎని ్నకలో భాగంగా ఓటు హక్కును వినియోగి ంచుకోనున్నారు. ఇందుకోసం 7 మండలాల్లో 18 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేసిన ట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి, ఆర్డీవో వి.శ్రీనివాసులు తెలిపారు. ఈ ఎన్నిక కోసం నియోజకవర్గంలోని నేరేడుచర్లలో జిల్లా పరిషత్ పోలింగ్ కేంద్రంలో 3 బూత్‌లను, పాలకీడులో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పోలింగ్‌కేంద్రంలో 1 బూత్‌ను, గరిడేపల్లిలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 3 పోలింగ్ బూత్‌లను, మఠంపల్లిలో వివేకవర్ధిని పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు, మేళ్లచెరువు జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 1 పోలింగ్ బూత్‌ను, చింత లపాలెంలో జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల పోలింగ్ కేంద్రంలో 1 పోలింగ్ బూత్‌ను, హుజూర్‌నగర్ పట్టణంలో 3 పోలింగ్ కేంద్రాలైన ఎన్‌ఎస్పీ క్యాంప్ జిల్లా పరిషత్

పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల పోలింగ్ కేం ద్రంలో 3 పోలింగ్ బూత్‌లు, వివిఎం పాఠశాల పోలింగ్ కేంద్రంలో 2 పోలింగ్ బూత్‌లు ఎన్నికల కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న 13,160 మంది పట్టభద్రులలో పురుషులు 8,975 మంది, 4,185 మంది స్రీ్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. సాధారణ ఎన్నికలకు భిన్నంగా ఈ ఎన్నికలో బ్యాలెట్ పేపర్‌ను వినియోగించడం జరుగుతుందని ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి 1, 2, 3 ...గా తమ ప్రాదాన్యత ఓటును వేయాల్సి ఉంటుందని తెలిపారు. బిఎల్ వోల ద్వారా ఇప్పటికే పట్టభద్రులకు పోలింగ్ స్లిప్‌లు అందజేసినట్లు తెలిపారు. ఎన్నిక ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీలు సహకరించాలని కోరారు.

# గురుకుల కళాశాలలో ఇంటర్ ప్రవేశాల కోసం దరఖాస్తులు

*రాజాపేట ప్రభాతవార్త:*

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంట్ మీడియట్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోవాలని యాదాద్రి రీజినల్ కోఆర్డినేటర్ ఎన్.రజిని కోరారు. ఆదివారం ఆమె రాజాపేట విలేకరులకు వివరాలు తెలిపారు. వరకు ఆన్‌లైన్‌లో రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మిర్యాలగూడ, మే 26 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం సల్కునూర్ శ్రీవిద్యానికేతన్ 1997-98 బ్యాచ్ పదవతరగతి పూర్వ విద్యార్థులసమ్మేళనం అదివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని వైష్ణవిగ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన సమ్మేళనంలో పూర్వ విద్యార్థులంతా ఒక్క చోట చేరి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు.తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానం చేశారు. అనంతరం తమ చిన్ననాటిమిత్రుల యోగ క్షేమాలు తెలుసుకొని ప్రస్తుతం తమ హోదాలను ఒకరికొకరు తెలుసుకున్నారు. మిర్యాలగూడ మండల సమాచారహక్కు వికాస సమితి మండల అధ్యక్షులు ఎంఎ కలీమ్ అధ్యక్షతన జరిగిన సమ్మేళనంలోవీరమళ్ల శ్రీధర్‌గౌడ్, ఎంఎ కరీం, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

*నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త*



నేరేడుచర్లలో ఆదివారం విద్యానగర్ యూత్ ఆధ్వర్యంలో సందినేని సురేష్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్‌లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగయ్య, ఇంజమూరు శ్రీకాంత్, కరీముల్లా, తాళ్ల సురేష్‌రెడ్డి, శంకరాచారి, పాల్వాయి కృష్ణమూర్తి, కట్ట గణేష్‌రెడ్డి, చింతమల్ల సైదులు, పాండునాయక్, గుగులోతు సైదానాయక్, పొన్నం సుఖేందర్‌గౌడ్,పొన్నం నగేష్, కోటేశ్వరరావు, పోటీల నిర్వాహకులు చిలకరాజు దుర్గాప్రసాద్, రవి, సతీష్, అఖిల్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మరమ్మతులు వెంటనే చేపట్టాలి

*నేరేడుచర్ల మే 26 ప్రభాతవార్త*

2024-25 విద్యా సంవత్సరానికి జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టి మౌలిక సదుపాయాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య సూర్యపేట జిల్లా అద్యక్షులు చిలకరాజు శ్రీను ఆదివారం కోరారు. జిల్లావా ్యప్తంగా ప్రభుత్వ పాఠశాలలు అనేక సమస్యలతో తాండవిస ్తున్నాయని,మూత్రశాలలు, మరుగుదొడ్లు, కలుషిత నీటితో విద్యార్దులు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉందన్నారు. బాలికల మరుగుదొడ్లకు సరైన సదుపాయాలు లేవన్నారు. పాఠశాలలో నీటి సమస్య ప్రదాన సమస ్యగా ఉందని, తరగతి గదులలో అనేక బెంచీలు విరిగి పోయాయని, తరగతి గదులకు ఎలాంటి భద్రతా లేకుండా పోయాయన్నారు. రా ష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల మరమ్మతులకు, మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్నందున సెలవులు పూర్తయ్యే లోపు మరమ్మతులు పూర్తి చేసి 2024 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ఉపయోగంగా ఉంటుందన్నారు.



# పూర్తి అయిన చెక్ డ్యాం నిర్మాణం

**-నిండు కుండలా...నీటి నిల్వలు...**

**-రైతుల హర్షం**

**-రెండేళ్లకు పూర్తయిన చెక్ డ్యాం**

*చిట్యాల, మే 26, (ప్రభాతవార్త)*



మొగుళ్లపల్లి, చిట్యాల, మండలాల మధ్య ఉన్న చలి వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యాం నిర్మాణం పనులు రెండేళ్ల అనంతరం పూర్తయ్యాయి. చెక్ డ్యాం ఇటీవల విడుదల చేసిన శ్రీరామ్ ప్రాజెక్ట్ నీటితో జలకల సంతరించుకుంది. నిండుకుండలా..నీటితో నిండిపోయింది. దీంతో ఆయకట్టు రైతులు ఆనందరం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెలితే మొగుల్లపల్లి మండలం పోతుగల్లు, చిట్యాల మండల నవాబుపేట సరిహద్దుగా ఉన్న చలివాగుపై చెక్ డ్యాం నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ నుండి రూ. 5.9 కోట్ల నిధులను మంజూరు చేసింది. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి 26 ఏప్రిల్ 2022 లో చెక్ డ్యాం నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. భారీ వర్షాల కారణంగా కొంతకాలం నిర్మాణం పనుల్లో జాప్యం జరిగింది. దీంతో రైతులు చెక్ డ్యాం నిర్మాణ పనుల జాప్యంపై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు సైతం గుత్తేదారుపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన గుత్తేదారు ఎట్టకేలకు నిర్మాణం పనులను పూర్తి చేశారు. రైతుల నుండి అనేక ఆటంకాలను ఎదుర్కొన్న గుత్తేదారు వాటిని అధిగమించి చెక్ డ్యాం పనులను వేగవంతం చేసి పూర్తి చేయడం పట్ల రెండు మండలాల ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన స్వల్పపాటి పనులను త్వరలో పూర్తి చేసి ప్రభుత్వ అనుమతితో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తామని అధికారులు తెలిపారు.




## ఘనంగా నేషనల్ పైలట్ డే

*భూపాలపల్లి, మే26, (ప్రభాతవార్త)*




నేషనల్ పైలెట్ డే వేడుకలు 108 సిబ్బంది ఆదివారం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ పాటి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి పైలెట్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు వివిధ రకాల ప్రమాదాలకు, విపత్తులకు గురైనప్పుడు వారి ప్రాణాలను రక్షించటంలో 108 పైలెట్స్ ప్రాణదాతలుగా నిలుస్తున్న తీరు అభినందనీయమన్నారు. అత్యవసర సేవలలో భాగంగా వారి కుటుంబాలలో అనేక కష్టనష్టాలు ఉన్నప్పటికి ప్రతి ధర్మం కోసం ప్రజా సేవకు పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఉత్తమ పైలెట్స్ వ్యవహరిస్తున్న తిప్పారపు రాజేందర్, వార్కుడి రవిలకు నేషనల్ పైలెట్ డే సందర్భంగా ఎంఆర్ఐ సంస్థ వారు గుర్తించి జిల్లా ఉత్తమ పైలెట్స్ గా ప్రశంసా పత్రాలను అందజేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ మెరుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా,
## గుడుంబా ముడి సరుకు పట్టివేత

**-కిరాణా షాప్ ముసుగులో**

**గుడుంబా ముడిసరుకు విక్రయం**

**-కఠిన చర్యలు తప్పవు**

**-కాటారం ఎక్సైజ్ సీఐ నరేందర్ హెచ్చరిక**

*మల్హర్‌రావు, మే 26, (ప్రభాతవార్త)*



మండలంలో గుడుంబా రవాణా జరుగుతుంది అని ఖచ్చితమైన సమాచారం అందుకున్న కాటారం ఎక్సైజ్ పోలీసులు ఆదివారం ఉదయం తెల్లవారుజామున వాహనాలు తనిఖీ చేయగా ద్విచక్ర వాహనంపై 16 లీటర్ల గుడుంబాను తీసుకొని వెళ్తుండగా పోలీసుల పట్టుకున్నారు. దొరికిన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పెద్దతూండ్ల గ్రామంలోని ఒ కిరాణం షాపులో గుడుంబా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలైన ఈస్ట్ ప్యాకెట్లు, పంచదార నిలువ ఉందన్న సమాచారంతో దాడి చేయగా అట్టి కిరాణా షాపు యందు 500 గ్రాముల బరువు గల 56 ఈస్ట్ ప్యాకెట్స్ మరియు 50 కేజీల బరువు గల 17 సంచుల చక్కెరను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో అజ్మీర సమ్మయ్య, అట్లెం రాజేందర్, రేవెల్లి సంతోష్ అనే ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్స్, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో కాటారం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ టి.నరేందర్, కాటారం ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కిష్టయ్య, హెడ్ కానిస్టేబుల్ రామ్ చందర్ మరియు కానిస్టేబుల్స్ వెంకట్ రాజు, కోటేశ్వర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోసం
## కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

*చిట్యాల, మే 26, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలో నేడు జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్నారు. తాసిల్దార్ ఎండి ఖాజా మొహియుద్దీన్, ఆర్ఐ రాజు, పంచాయితీ కార్యదర్శి రవికుమార్, ఏర్పాట్లు పూర్తిచేసి సిబ్బందికి సౌకర్యాలు కల్పించారు. మండల కేంద్రంలో రెండు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి తాసిల్దార్ తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా గ్రాడ్యుయేట్స్ ఓటర్స్ 1558 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ కోసం స్టేషన్‌లలో అన్ని సౌకర్యాలు కల్పించామని తాసిల్దార్ చెప్పారు. ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దలు చూపిన మార్గమే స్ఫూర్తిదాయకం

**-ఉత్సవ కమిటీ పెద్దలను సన్మానించిన**

**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్**

*మల్హర్‌రావు, మే 26, (ప్రభాతవార్త)*



మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామం ఆవిర్భవించి సుమారు 200 పై చిలుకు సంవత్సరాలు గడిచిన మన గ్రామ దేవతలైన శ్రీ బొడ్రాయి, శ్రీదేవి, భూదేవి, పోచమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన (బొడ్రాయి కొలుపు) జరపాలని మొట్టమొదటిగా ఆలోచన చేసిన గ్రామ పెద్దలైన బొబ్బిలి రాజయ్య,అక్కపాక సమ్మయ్య మరియు రావుల ఆంజనేయులను గ్రామ పెద్దలు ఉత్సవ కమిటీ సభ్యులు మరియు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్ ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పెద్దల ఆలోచనతో మొదలుపెట్టిన ఊరు కొలుపు మరియు మారుకొలుపు వేడుకకు ఘనంగా జరగడానికి సహకరించిన గ్రామ పెద్దలకు, దాతలకు ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి
## ఆర్థిక సహాయం

*చెన్నారావుపేట, మే 26, (ప్రభాతవార్త)*

బాధిత కుటుంబానికి తోటి ఆటో డ్రైవర్లు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని అక్కల్‌చెడ గ్రామశివారు కట్టయ్యపల్లికి చెందిన దుడ్డెశోభన్ అనే ఆటో కార్మికుడు ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు తోటి ఆటో కార్మికులు ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతుగా కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. చందాలుగా వేసుకున్న రూపాయలు 30వేలు వారి కుటుంబానికి అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు గుర్రపు బిక్షపతి, ఉపాధ్యక్షులు పైనాల రాజేష్, గౌరవ అధ్యక్షులు బండారి సత్యం, నాంపల్లి సంపత్, ముదురుకోల బిక్షపతి, ఎండి.పాషా, సుంకరి రాంప్రసాద్, జంగిలి సదయ్య, కందిక శేఖర్ తదితరులు ఉన్నారు. అలాగే చెన్నారావుపేట గ్రామ కొసవాడకు చెందిన ఎదురబోయిన వీరమల్లు ఇటీవలే చనిపోగా ఆటో కార్మికులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూపాయలు 10వేల ఆర్థిక సహాయం అందించారు.



## ఏఐటియుసి ఆధ్వర్యంలో
## అక్షయకు ఆర్థిక సహాయం

*భూపాలపల్లి, మే26, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి పట్టణానికి చెందిన కాజీపేట నరేస్ కుమార్తె ఇటీవల అగ్ని ప్రమాదంకు గురై రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. పేద కుటుంబానికి చెందిన అక్షయకు చికిత్స నిమిత్తం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్‌కుమార్ వారి కుటుంబానికి రూ. 5 వేల నగదును అందజేశారు. అసిస్టెంట్ బ్రాంచి సెక్రటరీ మాతంగి రాంచందర్, గురుజేపల్లి సుధాకర్‌రెడ్డి, ఎం విజేందర్, ఆసిఫ్‌పాషా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో పూజలు నిర్వహించిన జిల్లా
## ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్

**-గోశాల నిర్వహణ వేతనం అందజేత**

*గణపురం, మే 26, (ప్రభాతవార్త)*



మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాయం కోటగుళ్ళలో ఆదివారం పరకాల వాస్తవ్యులు భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపేశ్వరునికి, నందీశ్వరునికి పట్టు వస్త్రాలు పూలమాలను సమర్పించారు. అదేవిధంగా గోశాల నిర్వహణలో భాగంగా పనివారికి రూ. 12 వేల వేతనాన్ని అందజేశారు. అనంతరం అర్చకులు నరేష్ డాక్టర్ దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## రజక విద్యార్థులకు ప్రతిభా అవార్డు పురస్కారం

హనుమకొండ ఎడ్యుకేషన్, మే 26, ప్రభాతవార్త:



ఆదివారం హనుమకొండలోని కనిష్క డాబాలో 2024 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 9 ఆపై గ్రేడు సాధించిన రజక విద్యార్థులకు రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాన్ని విద్యార్థులకు అందజేశారు. సర్టిఫికెట్‌తో పాటు శాలువా పారితోషకం మెమొంటోలతో విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మనుకుంట్ల పెద్ద రాములు మాట్లాడుతూ.. రజక కులంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయి గ్రేడ్ సాధించడం అభినందనీయమని, రాబోయే రోజుల్లో మరింత శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ అవార్డు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎన్పిడిసిఎల్ పి.ప్రభాకర్ మాట్లాడుతూ.. క్రమశిక్షణ విధేయత మంచి నవరన అలవర్చుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి దశరథు మాట్లాడుతూ.. 2019 సంవత్సరం నుండి ఈ ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సొసైటీ ఆర్థిక కార్యదర్శి ఎస్.సోమయ్య మాట్లాడుతూ.. సొసైటీ సభ్యులు సొంతంగా డబ్బులు కేటాయించి ఈ ప్రతిభ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తమ పౌరులుగా ఈ జాతి బిడ్డలు ఎదగాలని అభిలాషిస్తున్నట్లు పేర్కొన్నారు. వెల్ఫేర్ సొసైటీ సభ్యులు డిఆర్ఓ శోభన్ బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయం చేయాలంటూ ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు దీక్ష

చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త



ప్రేమించిన వ్యక్తి తనను మోసం చేస్తున్నాడంటూ యువతి ప్రియుడి ఇంటి ముందు దీక్ష చేపట్టిన సంఘటన మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రుచిత అన్వేష్ అనే యువతీయువకులు సమీపనివాసాల వారన్నారు. వీరిద్దరు సుమారు 8 సంవత్సరాల నుండి కలిసి ఉండి ప్రేమించుకున్నారన్నారు. కాగా పెళ్లి విషయంలో యువకుడిపై అనుమానం రావడంతో పదిరోజుల క్రితం పోలీస్టేషన్‌కు వెళ్లారన్నారు. బందువులు పెద్దల సమక్షంలో ఒప్పందం కుదుర్చుకొని ఈ నెల 26న వివాహం చేసుకోవాల్సి ఉందన్నారు. అలాంటిది జరగకపోవడంతో మరోసారి యువతి వారి కుటుంబ సభ్యులు బందువులు పోలీస్టేషన్‌ను ఆశ్రయించారన్నారు. మరోసారి పోలీసులు పెద్దమనుషుల సమక్షంలో ఇరువురిని పిలిచి మాట్లాడిన ఫలితం లేకుండా పోయిందన్నారు. దీంతో ప్రేమించిన యువకుడు తనను మోసం చేస్తున్నాడంటూ న్యాయం చేయాలంటూ యువతి వారి ఇంటిముందు బైఠాయించింది. ఇందుకు స్థానిక మహిళలు సైతం అక్కడికి చేరుకొని యువతికి న్యాయం చేయాలని అండగా నిలిచారు. కాగా ఇరువురికి పెళ్లి చేసేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని మరో మూడు నెలలు ఆగాలంటున్నామని యువకుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం వితరణ

పోచమ్మ మైదాన్, మే 26, ప్రభాతవార్త

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నగరంలోని స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమానికి 50 కేజీల బియ్యం అందజేశారు. వరంగల్ జిల్లాకు చెందిన చింతిరెడ్డి మహేందర్ రెడ్డి - రాధ దంపతుల కుమారుడు చింతిరెడ్డి సుమంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా వీనస్ ఎంటర్ ప్రైజెస్ వెంకట రమణ రెడ్డి సహకారంతో రైస్ ఛాలెంజ్ -105లో భాగంగా వృద్ధాశ్రమానికి 50 కేజీల సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, పోలీసు కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు), స్వయం కృషి మహిళా సొసైటీ ప్రెసిడెంట్ తీగల శుభ పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతుల ప్రధానం

**-ప్రథమ స్థానంలో నిలిచిన చిన్నబండిరేవు క్రికెట్ జట్టు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని లచ్చిగూడెం గ్రామంలో గ్రామ ఉద్యోగుల సంఘం, ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గత 26 రోజులుగా నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కొత్తపల్లి వర్సెస్ చిన్నబండిరేవు జట్ల మధ్య హోరాహోరీగా జరిగింది. మొదటి బ్యాటింగ్ చేసిన కొత్తపల్లి జట్టు పది ఓవర్లకు 70 పరుగులు చేయగా ... తరువాత బ్యాటింగ్ చేసిన చిన్నబండిరేవు జట్టు 9.3 ఓవర్లలలో లక్ష్యాన్ని చేధించి టోర్నమెంట్ విజేతగా నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానంలో చిన్నబండిరేవు టీంకు రూ.25వేల నగదు, ట్రోఫీ, ద్వితీయ బహుమతి, కొత్తపల్లి టీంకు రూ.15వేలు ట్రోఫీను అందించారు. ఈ కార్యక్రమంలో లచ్చిగూడెం ఉద్యోగుల సంఘం నాయకులు చెంచయ్య, వీరస్వామి, బాబురావు, వీరమ్మ, రోషమ్మ, రంజిత్, సుభద్ర, రవి, శ్రీను, క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ లచ్చిగూడెం ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పలువురు గ్రామపెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## పర్ణశాల రామయ్యను దర్శించుకున్న జిల్లా ఇంచార్జ్ జడ్జీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ జడ్జీ ఎం.శ్రీనివాసరావు ఆదివారం కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత ఆలయంలోని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి పర్ణశాల ప్రాశస్త్యాన్ని తెలుసుకున్నారు. వీరి వెంట దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, పలువురు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ కోసం మేమున్నాం ఆధ్వర్యంలో అన్నదానం

చర్ల ప్రభాతవార్త:



మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 131వ వారం కార్యక్రమంలో భాగంగా తాతయ్య నానమ్మ, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వారి కుమారుడు తేగడ వాస్తవ్యులు ఎల్లమందల చక్రవర్తి, కుమార్తె ముత్యాల బబిత, కుటుంబ సభ్యులు పంపిన వితరణతో ఆదివారం మధ్యాహ్నం 12:30 గంటలకు చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 300 మందికి ఉచిత భోజనాలు పంపిణీ చేశారు. పేదవారికి ఈ విదంగా అన్నదనం చేయడం ఎంతో పుణ్యకార్యమని చైర్మన్ నీలి ప్రకాష్ తెలిపారు. అన్నదాల కుటుంబ సభ్యులతో పాటు, మీకోసం మేమున్నాం టీం సభ్యులు పాల్గొని తమ సేవలందించారు.




## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**-విద్యానికేతన్ పూర్వ ఎస్ఎస్‌సి విద్యార్థుల ఆత్మీయ సంబరాలు**

ప్రభాతవార్త-బాలసముద్రం:



హన్మకొండ జిల్లా పరిధి 7వ డివిజన్ పరిధి బ్రాహ్మణ వాడలోని విద్యానికేతన్ పాఠశాలలో 1999-2000 బ్యాచ్‌కు చెందిన ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 24సం.క్రితం ఇదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన విద్యార్థులు ఆదివారం సంయుక్తంగా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకొని గతంలో పాఠశాలలో గడిపిన మధురస్మృతులను నెమరు వేసుకొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ చాలా కాలం తర్వాత ఒకే వేదిక మీదకు వచ్చి గడిచిన రోజులు గురున చేసుకొని అందరిని ఒకే చోట కలవడం ఆనందంగా ఉందని 2025సం.మే మాసంలో ఇదే పాఠశాల వేదికగా సిల్వర్ జూబ్లి వేడుకలు నిర్వహించుకొనున్నామని తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో దొడ్డిపాటి హరికుమార్, ప్రవీణ్, దీప్తి, గీత, ప్రవీణ్, కిరణ్, సుమలత, రాకేష్, నవత, రంజిత్, హరీష్, కౌశిక్, హరికిషోర్, అవినాష్, శ్రావణి, స్వాతి, రమేష్, అరవింద్, సంధ్య, భవాని తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపులో బిర్లు నిల్... బెల్ట్ షాపులో ఫుల్

**-ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం**

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న రెండు వైన్ షాపులో బిర్లు కొరత ఉందని బోర్డులు ఏర్పాటు చేసిన షాపుల యజమానులు. కానీ మండలంలోని 19 గ్రామాలలో 150 నుండి 200 వరకు బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న క్రమంలో బెల్ట్ షాపులో ఏ బీరు అంటే ఆ బీరు ఏ మందు అంటే ఆ మందు బెల్ట్ షాపుల్లో దొరుకుతాయి. కానీ మండల కేంద్రంలో ఉన్న వైన్ షాప్‌లో మాత్రం బీర్లు దొరకక పోవడం గమనార్హం. బెల్ట్ షాపుల నిర్వాహకులు ఎక్కడ నుండి తెస్తున్నారో తెలువదని కొనుగోలు దారులు ఆరోపణ చేస్తున్నారు. రెండు వైన్ షాపులలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహకులు షాపులను నడిపించడం లేదని, పర్మిట్ రూంలో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు మందుబాబులు ఆరోపణ చేస్తున్నారు. టాయిలెట్లలో పరిశుభ్రత లోపించిందని, పర్మనెంట్ రూంలో కనీస సౌకర్యాలు శూన్యమని, కనీస వసతులు కరువైనాయని మందుబాబులు ఆరోపణ చేస్తున్నారు. గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న క్రమంలో బెల్ట్ షాప్ యజమానులపై ఎక్సైజ్ శాఖ అధికారులు కేసులు పెట్టి అనంతరం తెల్లారి నుండి షాపులు తెరవడంపై అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, అంతంత మాత్రాన దాడులు చేసి బెదిరింపులకే తప్ప సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ ఇవ్వక సెటిల్మెంట్ చేసి అనంతరం నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపణ చేస్తున్నారు. ఏది ఏమైనా ఎక్సైజ్ శాఖ పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు.



# సైన్స్ టీచర్స్‌ను సైన్స్ బోధనకే పరిమితం చేయాలి

## ములుగు జిల్లా సైన్స్ ఫోరం... అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్

**ములుగు, మే 26, ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత పాఠశాలల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు నియమించబడ్డాడని, అందులో సైన్స్ ఉపాధ్యాయులను సైన్స్ బోధనకే పరిమితం చేయాలని ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు శిరుప సతీష్ కుమార్ అన్నారు. భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ నియామక రాత పరీక్షలో గణితం అనే సబ్జెక్టు లేకుండా పరీక్షలు రాసి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయునిగా నియమించబడతారని ఆయన తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడు గణితం బోధించమని అడగడం సమంజసం కాదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు భౌతికశాస్త్ర విభాగం బోధించడానికి సిద్ధంగా ఉన్నందున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు 6 నుండి 10వ తరగతి వరకు సైన్స్ ను రెండు విభాగాలు చేసి భౌతిక, రసాయనిక శాస్త్రం మరియు జీవశాస్త్రం ఉపాధ్యాయులకు బోధన సులభ తరం జరిగేట్లుగా చూడాలని ఆయన సూచించారు. అదే విధంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఏడు సబ్జెక్టులుగా పరీక్షలు నిర్వహించాలని, ఫిజికల్ సైన్స్ మరియు బయాలజికల్ సైన్స్ పరీక్షలు కూడా మిగతా సబ్జెక్టుల మాదిరిగానే రెండున్నర గంటల సమయంలో వంద మార్కులకు పరీక్షలు నిర్వహించాలని ఆయన తెలిపారు. గణితశాస్త్ర



బోధనను భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులపై రుద్ది వారిని మానసిక ఇబ్బందులకు గురిచేయవద్దని సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలు

### శ్రీలక్ష్మీనృసింహా స్వామి, అమ్మవార్లకు తెప్పోత్సవం
### ఆంజనేయ స్వామికి అభిషేకం
### కొనసాగుతున్న అన్నధాన కార్యక్రమం

**మంగపేట మే26, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలు గత 8రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివార ం గుట్టపై ఉన్న చతుష్టార్చన ఎద్దుముక్కు ఆంజనేయస్వామి నిర్వహించారు. సాయంత్రం గుట్టపై ఉన్న కోనేరులో ఉన్న నీళ్ళలో తెప్పోత్సవం నిర్వహించారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహా క్షేత్రంపై వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఉదయం 5గంటల నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందుకే బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆదివారం ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుట్టపై ఉన్న ఆంజనేయ స్వామికి పూజారులు అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అలంకరించారు. మధాయహ్నాం సాదారణ పూజా కార్యక్రమాలు నిర్వహించిన పూజారులు సాయంత్రం కోనేరులో వైభవంగా తెప్పోత్సవం నిర్వహించారు. అనంతరం సాయంత్రం దోపోత్సవాన్ని మల్లూరు గ్రామంలో ఘనంగా



నిర్వహించారు. స్వామి వారి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అశ్వావాహనంపై గ్రామస్తులు, పూజారులు తీసుకువెళ్ళి గ్రామంలో దోపోత్సవం నిర్వహించారు. ఈకార్యక్రమం గ్రామంలో రాత్రి వరకు భక్తుల సమక్షంలో జరుగుతుంది. మల్లూరు గుట్టపై గత నాలుగు రోజులుగా భక్తులకు ఇబ్బందులు లేకుండా అన్నధాన కార్యక్రమాన్ని మండల ప్రజల సహాకారంలో నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో భద్రాచలం వేద పండితులు, మల్లూరు పూజారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# పెద్దల సభలో పాగా వేసేదేవరో

***సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త:***
నెల రోజులపాటు విరామం లేకుండా తమ పార్టీ అభ్యర్దులను గెలిపించుకోవాలనికాలుకు కంకణం కట్టుకోవాలని పట్టభద్రులైన ఓటర్లను ప్రధాన రాజకీయ పార్టీల నేతలు ప్రసన్నం చేసుకోవడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 5 నెలల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలుచేశామని తమ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించి పెద్దల సభకు పంపితే ఇంకా గ్రామాల్లో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని పట్టభద్రులైన ఓటర్లకు హామీలిచ్చారు. అలాగే ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక గతంలో నాలుగు సార్లు మమ్మల్నే గెలిపించారని ఈ సారి కూడా విద్యావేత్త అయినా రాకేష్‌రెడ్డిని గెలిపించాలని పట్టభద్రులైన ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం జరిగింది. బీజేపి అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించితే నిరుద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ఆ పార్టీ నేతలు విస్తృతంగా పట్టభద్రులైన ఓటర్లకు వివరించారు. అభ్యర్దుల గెలుపు కోసం పై పార్టీకి చెందిన వారు విస్తృతంగా ప్రచారం చేసి నానా తంటాలు పడ్డారు. సోమవారం జరగుతున్న ఖమ్మం, నల్గొండ, వరంగల్ జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికల్లో 12జిల్లాలోని 74 నియోజకవర్గాల నుండి 4లక్షల 61వేల 806 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. వీరందరి మండల కేంద్రాల్లో 605 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. అన్నిపోలింగ్ బూత్‌లలో లైవ్ వెబ్‌కాస్ట్ ఏర్పాటు చేయగా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. గౌరవ పెద్దల సభకు ఎన్నికయ్యే అభ్యర్థి 12 జిల్లాలో 74 నియోజకవర్గాలకు విస్తరించిఉన్న ఈ పదవికి తలపడుతున్న ప్రధాన అభ్యర్థి అయిన కాంగ్రెస్ నుండి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ నుండి రాకేష్‌రెడ్డి, బీజేపి నుండి ప్రేమేందర్‌రెడ్డిలల్లో ఎవరికి పట్టభద్రులైన ఓటర్లు పట్టం కట్టనున్నారో నేడు తీర్పు ఇవ్వనున్నారు.

***– 12 జిల్లాలో 4లక్షల 61వేల పట్టభద్రులు ఓటర్లు –***

సోమవారం జరగనున్న ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎన్నిక 12 జిల్లాలోని 74 ఆసెంబ్లీనియోజకవర్గాలతో విస్తరించి 4లక్షల61వేల మంది ఓటర్లు కలిగి ఉన్నారు. 605 పోలింగ్ కేంద్రాల్లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లాల వారీగా పట్టభద్రుల ఓటర్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో మొత్తం ఓటర్లు 83,879 మంది పట్టభద్రులు కాగా వీరిలో పురుషులు 50,676 కాగా మహిళలు 33,199మంది ఉన్నారు. భద్రాద్రి జిల్లాలో మొత్తం ఓటర్లు 40,106 కాగా వీరిలో పురుషులు 22,590కాగా, మహిళలు 10,616 మంది ఉన్నారు. నల్గొండ జిల్లాలో 80871 పట్టభద్రులు కాగా పురుషులు 51,560 మంది, మహిళలు 29,311మంది ఉన్నారు. సూర్యపేట జిల్లాలో పట్టభద్రులు 51497మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 34,176 మంది, మహిళలు 17,321 మంది ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పట్టభద్రులు 34,080 మందికాగా వీరిలో పురుషులు 20,838 మంది, మహిళలు 13,242 మంది ఉన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 43,812 మంది కాగా వీరిలో పురుషులు 27,038మంది, మహిళలు 16,774 మంది ఉన్నారు. హన్మకొండ జిల్లాలో మొత్తం 43,729 మంది కాగా వీరిలో పురుషులు 25,739మంది కాగా మహిళలు 17,990 మంది ఉన్నారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 4,679 మంది కాగా వీరిలో పురుషులు 3122 మంది, మహిళలు 1557 మంది ఉన్నారు. జనగాం జిల్లాలో మొత్తం 23,419మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 14,915 మంది, మహిళలు 8503 మంది ఉన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 34,933 మంది కాగా వీరిలో పురుషులు 22,948 మంది, మహిళలు 11,985మంది ఉన్నారు. ములుగు జిల్లాలో 10,290 మంది ఓటర్లు కాగా వీరిలో పురుషులు 6587 మంది, మహిళలు 3712 మంది ఉన్నారు. భూపాలపల్లి జిల్లాలో 12,535 మంది కాగా వీరిలో పురుషులు 8000 మంది, మహిళలు 4535 మంది ఉన్నారు. పై జిల్లాకు చెందిన పట్టభద్రులైన ఓటర్లు తమ ఓటు ద్వారా పెద్దల సభకు వెళ్లే అభ్యర్థికి తీర్పు ఇవ్వనున్నారు.

# ములుగు వార్త

## ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శలు



***కల్లూరు, మే 26, ప్రభాతవార్త***
ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కల్లూరు మండలం, లింగాల గ్రామంలో మునిగంటి సత్యం కుమారుడు మునిగంటి ఆంజనేయులును ఆదివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి పరామర్శించారు. అలాగే మోకాళ్ళ ఆపరేషన్ చేయించుకున్న గ్రామ పెద్ద ఒడిశా వెంకటేశ్వర్లును ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, ఏనుగు సత్యంబాబు, వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు, నాయకులు, పట్టణ, మండల, లింగాల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి ఎన్నికల విస్తృత ప్రచారం



***తల్లాడ, మే 26, ప్రభాతవార్త***
ఖమ్మం, వరంగల్, నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో తల్లాడ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యావేత్త, అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉన్న రాకేష్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు మారెళ్ళ దేవేందర్, నాయకులు కోవెల కృష్ణయ్య, షేక్ జాని, షేక్ ఫకీర్, వినుకొండ బాబు, కటుకూరి బాబు, నరసింహారావు, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ చలమాల హైమావత్ గౌడ్‌కు ఘన సన్మానం

**ఖమ్మం కల్చరల్, మే 26, ప్రభాతవార్త:**
భారత రాజ్యాంగం పొందుపర్చిన మానవ హక్కుల పరిరక్షణ సాధనకై అవిశ్రాంతంగా కృషి చేస్తూ 11వేల కుటుంబాలను కౌన్సిలింగ్ 36 జాతీయ ఆవార్డులు అందుకున్న మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్‌పర్సన్ డాక్టర్ చలమాల హైమావతిగౌడ్‌ను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపెట వెంకటేశ్వర్లు గౌడ్ ఖమ్మంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈసన్మాన కార్యక్రమంలో సినీ డైరెక్టర్ మొగిలి నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ తోటకూర అంజమ్మ పాల్గొన్నారు.



# సన్నవడ్ల సాగుకు రైతులు సై..

**సర్కారు రూ.500బోనస్తో ఈ ఏడాది పెరగనున్న విస్తీర్ణం**

**కిందటి సీజన్‌లో క్వింటాల్‌కు రూ.3వేలకు కొన్న మిల్లర్లు ట్రేడర్లు**

**దొడ్డురకాల కన్నా కాస్త దిగుబడి తగ్గినా లాభదాయకమే**



**రఘునాథపల్లి, మే 26 ప్రభాతవార్త :** ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో సన్నరకం వడ్లసాగుకే రైతులు సై అంటున్నారు. సాధారణంగా ప్రతీ వానాకాలం రాష్ట్రంలో 70శాతానికిపైగా సన్నవడ్లు పండిస్తుంటారు. ఈసారి ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500బోనస్ ప్రకటించడంతో సాగువిస్తీర్ణం గణనీయంగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. బహిరంగ మార్కెట్లోనూ సన్నబియ్యానికి విపరీతంగా డిమాండ్ ఉంది. దీంతో ప్రైవేటులోనూ మిల్లర్లు, ట్రేడర్లు సన్నవడ్లను మద్దతు ధరకు మించి కొంటున్నారు. కిందటి సీజన్‌లో క్వింటాల్‌కు రూ.2,800నుంచి రూ.3,200వరకు చెల్లించారు. దొడ్డురకాల కన్నా కాస్త తకునకవ దిగుబడి వస్తున్నా రేటుపరంగా చూస్తే సన్నాలు సాగే లాభదాయకం అని రైతులు అభిప్రాయపడుతున్నారు.

**–ఈసారి 55లక్షల ఎకరాల్లో..:**

సన్నరకం వడ్ల సాగుకు వానాకాలం సీజన్‌లో వాతావరణం అనుకూలంగా ఉంటుంది. దీంతో ఏటా ఈ సీజన్‌లో రైతులు సన్నవడ్లు ఎక్కువగా పండిస్తుంటారు. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా 66లక్షల ఎకరాల్లో వరిసాగవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. దాదాపు 55లక్షల ఎకరాల్లో అంటే 80శాతానికి పైగా సన్నాలు వేసే ఛాన్స ఉంటుందన్నారు. జనగామ జిల్లాలో సుమారు అటు ఇటుగా లక్షన్నర ఎకరాల్లో వరి సాగవుతుండగా ఇందులో అత్యధికంగా సుమారు లక్ష ఎకరాలకు పైగా ఎకరాల్లో 80శాతం సన్నవడ్లు పండిస్తారని వ్యవసాయశాఖ పేర్కొంది. గత సీజన్‌లో ఇరిగేషన్ సౌకర్యం ఉన్న ఉమ్మడి నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో 80శాతం సన్నాలు సాగుచేశారు. ఈసారి ఆయా జిల్లాలో 90శాతం వరకు సాగవుతుందని చెబుతున్నారు.

**వానాకాలంలో 70శాతానికిపైగా సాగు దిగుబడి తగ్గినా లాభమే..:**

దొడ్డురకాలు ఎకరానికి 28క్వింటాళ్ల దాకా దిగుబడి వస్తే సన్నాలు 22నుంచి 25క్వింటాళ్లు వస్తాయి. నిరుడు మద్దతు ధరక్వింటాల్‌కు కామన్‌గ్రేడ్ 2,183, ఏగ్రేడ్ రూ.2,203గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. వ్యాపారులు సన్నవడ్లకు రూ.3వేలపైనే చెల్లించారు. కొన్ని ప్రాంతాల్లో కోతలకు ముందే రైతులకు అడ్వాన్సులు ఇచ్చి మరీకొన్నారు. మద్దతు ధరకంటే ఎక్కువ రేటు రావడంతోపాటు ధాన్యాన్ని ఆరబెట్టడం, తూర్పారపట్టడం, కొనుగోలు కేంద్రాలకు తీసుకరావడం వంటి శ్రమ రైతులకు తప్పింది. ఈ ఏడాది ఎమ్మెస్పీ (మినిమమ్ సపోర్ట్ ప్రైస్)ను కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. ఓపెన్ మార్కెట్‌లో నిరుటితో పోలిస్తే ధరలు తగ్గినా ప్రభుత్వం ఇచ్చే రూ.500బోనస్‌తో కలిపి రైతులకు క్వింటాల్‌కు రూ.2,700కు పైనే గిట్టుబాటయ్యే ఛాన్స్ ఉంది.

**– సూపర్ ఫైన్ రకాలు ఇవే..:**

తెలంగాణలో ఎక్కువగా ఆర్‌ఎస్‌ఆర్, కెఎన్‌ఎం. వర్ష, కావేరి, హెచ్‌ఎంటి, చింటు, జైశ్రీరామ్, బీపీటీ వంటి సన్నరకాలు సాగుచేస్తున్నారు. అలాగే వివిధ జిల్లాల్లో సాయిరామ్, సాయిరామ్ గోల్డ్, దఫరి 1008, అక్షయగోల్డ్, సిరి, సమృద్ధి, జీకే సావిత్రి, దివ్యజ్యోతి, అంకుర్ 101, డబ్ల్యూజీఎల్ 14రకాలు కూడా వేస్తున్నారు. సన్నవడ్లకు సుడిదోమ, అగ్గితెగులు కాండం తొలిచే పురుగు ఎక్కువగా సోకుతుంది. రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తే తెగుళ్ల సమస్యను అధిగమించొచ్చు. ఈసారి సన్నాలు సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం రైతులకు సబినసడీపై సీడ్ సప్లయ్‌చేసే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తుంది.

**ఈసారి సన్నాలే వేస్తా... : బాలాపూరి రాజేందర్ (గ్రామం కంచనపల్లి, మం: రఘునాథపల్లి)**



నిరుడు వానాకాలంలో నాకున్న రెండు ఎకరాలతోపాటు ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని దొడ్డు వడ్లు వేసిన. ఎకరానికి 70బస్తాల దిగుబడి వచ్చింది. అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలో కొనుగోలు కేంద్రాల్లో క్వాలిటీ లేదని కటింగ్‌పెడుతామన్నారు. బయట క్వింటాల్ రూ.1,850కి అమ్మిన. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.500 బోసన్ ప్రకటించడం సంతోషం. నేను ఈసారి సన్నాలే వేస్తాను.

**ప్రభుత్వం ఇచ్చే రూ.500బోనస్ గిట్టుబాటు అయితది..: కావటి భాస్కర్‌యాదవ్ (గ్రా: జాఫర్‌గూడెం, మం:రఘునాథపల్లి)**

వానాకాలం సీజన్‌లో 15ఎకరాల్లో సన్నాలు వేసిన. ఎకరానికి 25క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ప్రైవేటు వ్యాపారులు క్వింటాల్‌కు రూ.3,150లకుకొనుగోలు చేశారు. నిరుడు మార్కెట్‌లో సన్నవడ్లకు మంచి రేట్లు ఉండే, కానీ ఏటా ఇట్లనే ఉంటదన్న గ్యారంటీ లేదు. వ్యాపారులు రేట్లు పెంచవచ్చు లేదా తగ్గించొచ్చు. ఒకవేళ రేట్లు తగ్గినా ప్రభుత్వం ఇచ్చే రూ.500బోనస్ తో గిట్టుబాటు అయితది.



# పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామగ్రి

**కేంద్రాల వద్ద సౌకర్యాలు ఏర్పాటు**

**పోలింగ్ బూత్‌ల వద్ద 144సెక్షన్**

**సత్తుపల్లి, మే 26, ప్రభాతవార్త:** ఖమ్మం,వరంగల్,నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సోమవారం జరుగుతుండటంతో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 23పోలింగ్‌బూత్‌లకు ఆదివారం సాయంత్రం ఎన్నికల సామాగ్రితో పాటు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. ఖమ్మంఎస్‌ఆర్‌అండ్‌బిజిఎన్‌ఆర్ కాలేజి నుండి ఎన్నికల సామాగ్రిని సిబ్బందిని నియోజకవర్గ ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లకు ప్రత్యేక బస్సుల ద్వారా పోలీసుల ఎస్కార్డ్‌తో చేర్చారు. బ్యాలెట్ పేపర్ ద్వారా జరుగుతున్న ఈ ఎమ్మెల్సీ ఎన్నికకు నియోజకవర్గాల సత్తుపల్లి, వేంసూరు,పెనుబల్లి,కల్లూరు, తల్లాడ మండల కేంద్రాల్లో 23పోలింగ్‌బూత్‌లను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణకు ముగ్గురు తహశీలార్ధలను సర్కారు అధికారులుగా నియమించి ఒక్కొక్కరికి మూడు రూమ్‌లు కేటాయించారు. సత్తుపల్లి తహశీల్దారు యేగేశ్వరరావుకు సత్తుపల్లిలోని 10 పోలింగ్ బూత్‌లు కేటాయించగా కల్లూరు తహశీల్దారు సాంబశివుడుకు మూడు రూమ్‌లు, తల్లాడ తహశీల్దార్ కె.రవికిమూడు రూమ్‌లు కేటాయించారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి, పోలింగ్ సిబ్బందిని పది బూత్‌లకు రెండు బస్సులు నియోజకవర్గానికి ఆరు బస్సులు కేటాయించగా ఖమ్మంనుండి ఈ బస్సులు నేరుగా పోలింగ్ కేంద్రాలకు కల్లూరు ఆర్డీవో ఎల్.రాజేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ ఎస్కార్డ్‌తో ఆదివారం సాయంత్రానికి చేరుకున్నాయి. సోమవారంఉదయం8.00గంటల నుండిసాయంత్రం 4.00గంటల వరకు జరిగే పోలింగ్‌కు పట్టభద్రులు తమ ఆధార్‌కార్డుతో వచ్చి ఓట్లు వేయాలని ఆయన కోరారు. పోలింగ్ అనంతరం పోలింగ్ బాక్సులను ఖమ్మం తరలించనున్నారు.






## రజక విద్యార్థులకు రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధర్వంలో ప్రతిభా పురస్కారం





**వరంగల్ కలెక్టరేట్, మే 26, ప్రభాతవార్త :** రజక విద్యార్థులకు ప్రతిభా అవార్డు పురస్కారం ఆదివారం రోజు వరంగల్‌లో ప్రవేట్ ఫంక్షన్ హాల్లో 2024 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 9 ఆపై గ్రేడు సాధించిన రజక విద్యార్థులకు రజక ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాన్ని విద్యార్థులకు అందజేయడం జరిగింది. అనంతరం సర్టిఫికెట్ శాలువా పారితోషకం మెమొంటోలతో విద్యార్థులను సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు మునుకుంట్ల పెద్ద రాములు మాట్లాడుతూ రజక కులంలో పుట్టి ప్రభుత్వ పాఠశాలో చదివి ఈ స్థాయి గ్రేడ్ సాధించటం అభినందనీయమని రాబోయే రోజుల్లో మరింత శ్రద్ధ వహించి ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావాలని కోరారు. ఈ అవార్డు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ ఎన్పిపిసియల్ పి.ప్రభాకర్ మాట్లాడుతూ క్రమశిక్షణ విధేయత మంచి ప్రవర్తన అలవర్చుకుంటే సమాజంలో గౌరవం పెరుగుతుందన్నారు. ప్రధాన కార్యదర్శి ఎస్. దశరద్దు మాట్లాడుతూ 2019 సంవత్సరం నుండి ఈ ప్రతిభ పురస్కారాలు అందిస్తున్నామన్నారు. సొసైటీ ఆర్థిక కార్యదర్శి ఎస్ సోమయ్య మాట్లాడుతూ సొసైటీ సభ్యులు సొంతంగా డబ్బులు కేటాయించి ఈ ప్రతిభ పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉత్తమ పౌరులుగా ఈ జాతి బిడ్డలు ఎదగాలని అభిలాషిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సొసైటీ సభ్యులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

**వరంగల్ కలెక్టరేట్, మే 26, ప్రభాతవార్త :**



జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. వరంగల్ – ఖమ్మం – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులలో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# అద్దె భవనాల్లో అధికారుల తిప్పలు తప్పేదెన్నడు

**-ఏటా లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్న ప్రభుత్వం**

**-కనీస సౌకర్యాలు లేక సిబ్బంది అవస్థలు**

**-సొంత భవనాలు లేక ఏళ్లతరబడి అధికారులకు తప్పని తిప్పలు**

*మరిపెడ,మే26,ప్రభాతవార్త*

మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు లేక ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో అధికారులు విధులు కొనసాగిస్తున్నారు. ఐసిడిఎస్ కార్యాలయం, ఇరిగేషన్ కార్యాలయం, పోస్టాఫిస్, ఎస్‌బిఐ బ్యాంకు, కాకతీయ గ్రామీణ వికాస్ బ్యాంక్, పలు గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాలు, మహాత్మ జ్యోతిబాపులే బిసి గురుకుల పాఠశాల ఇలా అనేక ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో అరకొర వసతులతో అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. నేటికి సొంత భవనాలు లేక లక్షల రూపాయల ప్రజల ధనం అద్దెల రూపంలో వృధా అవుతుందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు పరాయి పంచన విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్యస్థితి నెలకొంది. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రం ఆయా శాఖలకు గత ప్రభుత్వాలు నిధులు కేటాయించక



పోవడం వల్లనే సొంత భవనాలు నిర్మించ లేకపోయామనే అబి ప్రాయాలు వ్యక్తమ వుతున్నాయి. అద్దె భవనాల్లో నిర్వహించే ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం ప్రజలు చేరుకోవాలంటే అడ్రస్ సరిగా తెలియక అనేక ఇబ్బందు లకు గురవుతున్నారు. ఎప్పుడు ఏ కార్యాలయం ఎక్కడికి మారు తుంతో తెలియని అయో మయ పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. అద్దె భవనాల్లో త్రాగునీరు, విద్యుత్‌సౌకర్యం, మరుగుదొడ్లు లేక మహిళలు, వృద్దులు నానా తంటాలు పడుతున్నారు. ఆసరా పెన్షన్ కొరకు వృద్దులు, వికలాంగులు పోస్టాఫిస్‌కు వెళ్లాలంటే జంకుతున్నారు. అదేవిధంగా ఐసిడిఎస్ కార్యా లయానికి, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలు, బాలింతలు చిన్నా రులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కోవల్సిన దుస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ కార్యాల యాలకు సొంత భవనాలు నిర్మించేలా సరిపడా నిధులు కేటాయించి త్వరితగతిన భవన నిర్మాణాలు నిర్మించేలా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గూడూరు గుడిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**-అలరించిన పుష్పయాగం, ద్వాదశ వాహన సేవ**

*గూడూరు,మే26,ప్రభాతవార్త*

గూడూరులోని లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో వారం రోజుల పాటు దివ్యంగా కొనసాగిన బ్రహ్మోత్సవాల వేడుకలు శనివారం రాత్రితో ముగిసాయి. ఈ రోజు అర్ధరాత్రి దాటిన తర్వాత రెండు గంటల వరకు కొనసాగిన ఈ వేడుకలు భక్తులను ఎంతగానో అలరించాయి. చివరి రోజు శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు రకాల దైవ కార్య



క్రమాలు నిర్వహించిన అనంతరం రాత్రి ఆలయ ప్రాంగాణంలో శ్రీపుష్ప యాగం కన్నుల పండుగగా జరిపారు. అనంతరం 12సేవలతో స్వామి వారిని సేవించిన భక్తులు స్వామివారికి జేజేలు పలుకుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం ఉత్సవాల ముగింపు సూచకంగా ధ్వజ స్తంభానికి ఉన్న ధ్వజ పటాన్ని అర్చకులు ఉపసంహరించారు. ఆలయ స్థానాచార్యులు



వేదాంతం వరదరాజా చారి నిత్య అర్చకులు వేణు గోపాల స్వామిలతో పాటు హన్మకొండ నుండి ప్రత్యేకంగా వచ్చిన భక్తబృందం యాగ్ని కుల బృందం బ్రహ్మోత్సవాల వేడుకను తమ వేదమంత్రాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులను వాహకులను దివిటీ పట్టిన వారిని అన్ని సేవలు ఈ బ్రహ్మోత్సవాల విజయవంతం కొరకు అందించిన వారందరిని ఘనంగా సన్మానించారు. ఉత్సవాల చివరిరోజు కార్య క్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొనక పోయినప్పటికీ అధ్యక్షులుగా ఉన్న నునావత్ రమేష్‌నాయక్ కార్యదర్శి కల్సాని వేణుమాధవరెడ్డిల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎం.వెంకట్‌రెడ్డి దంపతులు, వాంకుడోతు కొమ్మాలు కట్టయ్యలతోపాటు మెరుగు నరేష్, లక్ష్మినారాయణస్వామి సేవా సమితి సభ్యులు, హనుమాన్ భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, మే 26, ప్రభాతవార్త :*

వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ విధులను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 7 రూట్‌లలో 17 పోలింగ్ కేంద్రాలకు చేరనున్న పోలింగ్ సిబ్బందిని పంపిణీ చేశారు. వాహనాల్లో సామాగ్రితో సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాలకు వెళ్లారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పటిష్టమైన పోలీస్ భద్రత నడుమ నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. పట్టభద్రులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ సిహెచ్. మహేందర్ జీ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ములుగు ఆర్డీఓ సత్యపాల్



రెడ్డితో కలిసి పరిశీలించారు. ఎన్నికలలో జిల్లాలో 20 మంది పీఓలు, 20 మంది ఏపీఓలు, 40 మంది ఓపీవోలు, 20 మంది మైక్రో అబ్జర్వర్‌లు ఏడు రూట్‌లకు గాను తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఏడు సెక్టార్ జోనల్ అధికారులు పాల్గొన్నారు. మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఏవివి స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని ఆంధ్ర విద్యాభివర్థిని హైస్కూల్ మట్టెవాడ (ఏవివి హైస్కూల్) 1998-99లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వరంగల్ చౌరస్తాలోని ఓ ప్రయివేట్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం ఘనంగా జరిగింది. 25 సంవత్సరాల తర్వాత చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఆనాటి మధుర జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అంతేకాక ఆ నాడు తమకు చదువు చెప్పిన గురువులను శాలువగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఇపుడు వివిధ రంగాల్లో ఉండడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.



## ఖరీఫ్‌కు పొంచివున్న నకిలీల బెడద

**మొదటి పేజి తరువాయి :**

అడ్డదారులు తొక్కైన సరే లాభాలు గడించాలనే విధానాలనే పక్కాగా అమలు చేసే వ్యాపారస్తులు,అన్నం పెట్టే రైతుల పట్ల అదే సూత్రాన్ని అవలంబి స్తున్నారు.అక్రమదందాలను అరికట్టేందుకు సంబంధిత అధి కారులు చేస్తున్న కట్టడి చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదు.దాంతో ఏటా ప్రైవేట్ ఫెర్టిలేజర్ యజమానులు చీకటి వ్యవహారం జోరుగా సాగిస్తున్నారని,వచ్చే ఖరీఫ్‌కు సైతం నకిలి విత్తనాలు,ఎరువుల బాధలు పొంచి వున్నాయనే అభిప్రాయం రైతుల నుండి వ్యక్తమవుతున్నాయి.పరకాల మండ లంలో వర్షాభావంపై ఆధారపడి రైతులు దాదాపు 3వేల హెక్టార్లలో సాగు చేస్తుంటారు.గొలుసుకట్టు చెరువులు,చలివాగులపై అధారపడి వరి,పత్తి ప్రధాన పంటలుగా,మొక్కజొన్న,జొన్న తదితర పంటలను సాగు చేస్తుంటారు. మండలంలో 2500పైగా రైతు కుటుం బాలు వుండగా, వ్యవసాయ కూలీలుగా 5వేల మంది ఆధారపడి వున్నారనే రికార్డులు చెపుతున్నాయి. వచ్చే వానాకాలం పంట వేసేందుకు రైతులు వేసవి దుక్కులు దున్నుతూ సన్నదం చేస్తుంటే,మరోవైపు ప్రైవేట్ వ్యాపారస్తులు కొంతమంది, రైతులను నిలువున ముంచేందుకు కాచుకుని వున్నారు. నాణ్యత కలిగిన విత్తనాలు విత్తితేనే పంట ఆరోగ్యంగా మొలకెత్త డానికి, పంట మెదిగి మంచి దిగుబడులు రావాలంటే కల్తిలేని క్రిమి సంహారక మందులు, ఎరువులు కావాలి.లాభార్జనే లక్ష్యంగా,అమాయక రైతులను నమ్మ బలికి, ప్రభుత్వ ఆమోదం లేని లూజ్‌గా విత్తనాలు అమ్మడం, అనుమతి లేని మందులు కట్టబెడుతూ నిలువునా ముంచు తున్నారు. చట్ట వ్యతిరేక వ్యవహారాలను కట్టడి చేసేందుకు,సంబంధిత అధి కారులు ఎన్ని చర్యలు తీసుకుంటున్న అక్రమ దందాలు కొనసాగుతూనే వున్నాయి.రైతులు మోసపోతూనే వున్నారు.తనిఖీలు చేయాల్సిన అధికారులు,వ్యాపారస్తులు మధ్య సంబంధాలున్నాయనే ఆరోపణలు సైతం వున్నాయి.అయితే ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేసే విత్తనాలు,ఎరువులు సకాలంలో రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని,తరుచు ప్రయివేట్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలి.నకిలీ విత్తనాలు అమ్మకాలు చేసే వారి లైసెన్స్‌లు రద్దు,ప్రయివేట్ దుకాణాల వద్ద ధరల పట్టిక,రైతులకు రసీదులు అందించే విధంగా చూడాలి.విడిగా (లూజ్) విత్తనాల అమ్మకాలను అరి కట్టాలి తదితర కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేసే కొంతవరకైనా ఈ నకిలీల వ్యవస్థను నివా రించవచ్చని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆహ్వాన పత్రికను విడుదల చేసిన ఎంఎల్ఏ గండ్ర

*భూపాలపల్లి, మే26, ప్రభాతవార్త*



గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలో జూన్ 1 నుండి 5 వరకు జరిగే చిరుతల రామాయణం నాటిక ప్రదర్శనకు సంబందించిన ఆహ్వాన పత్రికను ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు విడుదల చేశారు. చిరుతల రామాయణ భక్త మండలి ఆద్వర్యంలో జరిగే శ్రీరామ పట్టాభిషేక మహోత్సవ చిరుతల రామాయణ నాటిక ప్రదర్శనకు రావాలని కమిటీ సభ్యులు ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావుకు ఆహ్వాన పత్రికను అందజేసి ఆహ్వానించటం జరిగింది. జూన్ 1న శ్రీసీతారామ కళ్యాణం, 2న సీతారాముల అరణ్యవాసం, 3న వాలివధ, 4న లంకా దహనం, 5న రావణ వధ కార్యక్రమాలు ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంకు హాజరు కావాలని ఎంఎల్ఏను కోరారు.

## సమస్యను పరిష్కరించాలని వినతి

*ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని నెక్కొండ రోడ్డువైపు నాలుగవ వార్డులో వర్షం నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వర్షం పడితే నీరుపోవడానికి కందకం ఉండేదని,ఈ క్రమంలో నీరు ఇండ్లలోకి రాకపోయేదని,కానీ ప్రస్తుత అకంద కాలను పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టడంతో నీరు ఇండ్లలోకి వస్తున్నందున ప్రజలు రోగాల బారిన పడకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమ్మూర్తి, గంజి సురేందర్‌రెడ్డి, సుంకరి శివ,సుంకరి రజిన్,నాగెల్లీ మురళి, కొనగంటి మహేందర్,దుంపల రాజయ్య,ముస్కు మహేందర్,నాగెల్లి సందీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలం వచ్చిందంటే నరకయాతన

**వర్షం నీరు,చెరువు కట్ట ఊటతో ఇండ్లన్నీ జలమయమవుతాయి.**
**గత యాభై ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్నా వారు లేరు.**
**నడికూడ మండలం నార్లాపూర్ గ్రామస్తుల ఆవేదన..**

నడికూడ,ప్రభాతవార్త:

హన్మకొండ జిల్లా నడికూడ మండలం నార్లాపూర్ గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే వర్షాకాలం ముగిసే వరకు ప్రతీ ఏటా నరకయాతన అనుభ



విస్తున్నామని గ్రామం లోని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి ఆనుకుని ప్రవహించే వాగు వరద ఇండ్లలోకి చేరి ఇండ్లన్ని నీటి మయమ వుతుంటాయి. ఒక్కోసారి రాత్రి నిద్రిస్తున్న సమయంలో వరద నీరు ఇండ్లలోకి చేరిన సందర్భాలు ఉన్నాయని చెబుతున్నారు.మరో పక్క గ్రామంలోని ఊరి పెద్ద చెరువు కింద ఉన్న ఎస్సీ కాలనీలో వర్షం నీటికి,చెరువు నీరు ఊట పడి ఇండ్లన్నీ నీటిమయమై ఇండ్లల్లో ఉండలేని పరిస్తితి నెలకొంటుంది.బారీ వర్షాలు పడినపుడు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కుబిక్కుమంటూ ఉంటామని అక్కడి కాలనీ వాసుల ఆవేదన.గత ఏడాది రాత్రికి రాత్రి పడిన భారీ వర్షానికి అనేక ఇబ్బందులు పడినట్టుగా చెబుతున్నారు.వర్షాకాలం మొదలైప్పటి నుండి ముగిసే వరకు మా గోస అంతా ఇంతా కాదని వర్షం పడితే నిద్ర లేని రాత్రులు గడపాల్సి వస్తుందని వారు ఆవేదన చెందుతున్నారు.సంబందిత అధికారులు ముంపు ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోకపోవడంతో మళ్లీ వర్షాకాలం మొదలైందంటే బారీ వర్షాలకు నరకయాతన తప్పదని గ్రామంలోని ఆ కాలనీకి సంబందించిన పలువురు ఆవేదన చెందుతున్నారు. చెరువు కట్ట



కింద ఉన్న ఎస్సీ కాలనీలో దాదాపుగా 50కి పైగా కుటుంబాలు నివసిస్తున్నారు. ప్రతీ వర్షాకాలంలో చెరువు నీరు ఊట రూపంలో ఇండ్లలోకి చేరి ఇండ్లన్నీ నిండిపోతుంటాయి.ఇండ్లలోకి చేరిన నీటిని కూలర్ మోటార్లతో బయటకు ఎత్తిపోసుకుంటూ బారీ వర్షాలు పడినపడిపుడు కొన్ని కుటుంబాలు నివాసం ఉండలేకుండా ఉండడంతో అధికారులు,స్తానిక ప్రజాప్రతినిదులు గ్రామంలో తాత్కాళికంగా ఏర్పాటు చేసిన వసతే వారికి దిక్కవుతుంది.గత ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడ్డామని వర్షాలు పడినపుడు గత ఎమ్మెల్యేతో పాటు అధికారులు కూడా వచ్చి మా పరిస్తితి చూసి వెళ్తుంటారని కాని మా సమస్యకు శాశ్వత విముక్తికి ఏమి చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు.గత యాభై ఏండ్లుగా ఇలాగే ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వాలు మారుతున్నాయి,నాయకులు మారుతున్నారు గాని మా సమస్యను పట్టించుకునే వారు లేరని ఈ సారి కూడా ఇబ్బందులు తప్పేలా లేదని వారు బాదపడుతున్నారు.

**వేరే చోట ఇంటి స్థలాలు కెటాయించాలి - ఆ కాలనీ మహిళలు**

ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని గ్రామంలోని ఆ కాలనీలో కొందరు మహిళలు ఆందోళన చెందుతున్నారు.మా ఓట్ల కోసం నాయకులు తిరుగుతారు కాని గెలిచిన తర్వాత మా సమస్యలను పట్టించుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో ఎవరూ పట్టించుకోలేదని ఈ ప్రభుత్వంలోనైనా పరకాల ఎమ్మెల్యే మా సమస్యను పట్టించుకొని మాకు వేరే చోట ఇంటి స్థలాలు కెటాయించి డబుల్ బెడ్రూంలు మంజూరు చేయించాలని వారు కోరుతున్నారు.

# అజర ఆస్పత్రిలో (టిఏవిఐ) ప్రక్రియతో మరో అద్భుత విజయం

**విజయోత్సవంలో కార్డియాలజీ బృందం**

పోచమ్మ మైదాన్, మే 26, ప్రభాతవార్త



కార్డియోవస్తుకులర్ కేర్లో అగ్రగామిగా ఉన్న అజర ఆస్పత్రిలో కార్డియాక్ డిపార్టుమెంట్‌లో మరో గొప్ప విజయాన్ని సాధించింది. 87 ఏండ్ల ఏ అజర ఆస్పత్రిలో ట్రాన్స్కథెటర్ అయోర్టిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్ (టిఏవిఐ) ప్రక్రియ ద్వారా ఆమె సంపూర్ణంగా కోలుకున్నారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

**క్లిష్టమైన వైద్య చరిత్ర**

ఎ అనే పేషంట్ హైపర్ టెన్షన్, డయాబెటిస్, క్రానిక్ ఆబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిజీస్ వంటి సంక్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు ఆమె తీవ్రమైన బృహద్దమని కవాటన స్టెనోసిస్ తో బాధపడుతూ అనేక ఆస్పత్రుల నుండి వైద్య సాయం కోరినప్పటికీ ఆమె పరిస్థితి అపరిష్థితి పరిష్కృతంగా ఉండిపోయింది.

**అజర ఆస్పత్రి కొత్త ఆశ**

అజర ఆస్పత్రికు ఆమె వచ్చిన తర్వాత ప్రముఖ కార్డియాలజిస్ట్ టీం రోగి పరిస్థితిని విశ్లేషించి తగిన చికిత్స ప్రణాళికను వేగంగా రూపొందించింది. కాథెటర్ ఆధారిత (టిఏవిఐ) ప్రక్రియను ఎంచుకోవడం ద్వారా దెబ్బ తిన్న బృహద్దమని కవాటాన్ని కృత్రిమ కవాటంతో భర్తీ చేయాలని నిర్ణయించారు.

**విజయవంతమైన ప్రక్రియ**

అజర ఆస్పత్రిలో అత్యాధునిక సాంకేతిక పరి జ్ఞానంతో పాటు నిష్ణాతులైన వైద్యుల నైపుణ్యంతో నిర్వ హించబడిన ఈ ప్రక్రియ ఎ వరూ ఊహి ంచని విధంగా అద్భుతమైన విజయాన్ని సాధించింది. రోగి ఏ గుండె పనితీరు మొత్తం శ్రేయస్సులో గణనీయమైన మెరుగుదలను అనుభవిస్తున్నారు.

**కార్డియాలజీ బృందం సంతృప్తి**

తాము ఎంతో బాధ్యతతో కట్టుబడి ఉన్నామని విజయవంతమైన టిఏవిఐ ప్రక్రియ తమకు ఒక మైలు రాయి అని కార్డియాలజీ డిపార్టుమెంట్ బృందం సంతృప్తి వ్యక్తం చేసింది.

**శ్రీమతి ఏ కార్డియాలజీ బృందానికి కృతజ్ఞతలు**

పూర్తిగా కోలుకుంటున్న రోగి ఏ అజర ఆస్పత్రి వైద్య బృందానికి ముఖ్యంగా కార్డియాలజీ డిపార్టుమెంట్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు అజర ఆస్పత్రిలోని వైద్యులు సిబ్బందికి వారి సంరక్షణ నైపుణ్యంతో పాటు రోగుల పట్ల శ్రద్ధకు చాలా కృతజ్ఞతలు. ఈ టిఏవిఐ ప్రక్రియ నా పూర్వ ఆరోగ్య శక్తిని తిరిగి పొందే అవకాశం ఇచ్చిందని ఆమె తెలిపారు.

**ఆరోగ్య సంరక్షణలో అజర ఆస్పత్రి ప్రాధాన్యత కొనసాగుతుంది**

ఈ అరుదైన విజయం అజర ఆస్పత్రిను హృదయ సంబంధ సంరక్షణలో అగ్రగామిగా మరింత పటిష్టం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో పాటు రోగుల శ్రేయస్సు పట్ల దయా దృక్పథంతో అజర ఆస్పత్రి మెడికల్ ఎక్స్‌లెన్స్ పట్ల తమ నిబద్ధతను నిరంతరం కొనసాగిస్తూనే ఉంటుందని అజర హాస్పిటల్స్ సీఈఓ టి.వెంకటేశ్ తెలిపారు.

# నేడు బ్యాలెట్ పోరు

పరకాల-ప్రభాతవార్త:

వరంగల్,ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎన్నికల బ్యాలెట్ పోరు సోమవారం పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా జరగనుంది.ఈ ఎన్నికలు ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభమై సాయంత్రం 4గంటలకు ముగియనున్నాయి.ఈ ఎన్నికలను నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సర్వం సిద్దం చేసింది.పరకాల పట్టణంలో 6 పోలింగ్ కేంద్రాల్లో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు.సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.ఒకవేళ స్లిప్‌లు కలిగి క్యూలో ఓటర్లు నిల్చొని ఉంటే వారి సంఖ్య పూర్తయ్యేవరకు పోలింగ్ నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు అందాయి.పోలింగ్ సరళిని క్షుణ్ణంగా పరిశీలించేందుకు ప్రతి కేంద్రంలోనూ వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి ముగ్గురు అధికారులను అవసరమైన చోట మరొక సిబ్బందిని అదనంగా నియమించారు.పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 52మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.పరకాల నియోజకవర్గంలో 15వేల మంది ఓటర్లు తమ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించిన ఏదైనా గుర్తింపు కార్డును ఒకదాన్ని తీసుకెళ్లాల్సి ఉంటుంది.పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను నల్లగొండకు తరలిస్తారు.జూన్ 5న ఈ ఓట్ల లెక్కింపు ఉంటుంది.అభ్యర్థులతో పాటు నోటాకు కూడా బ్యాలెట్ పత్రంలో చోటు కల్పించారు.అభ్యర్థులపై అయిష్టత కలిగినవారు తమ ఓటును నోటా కింద ప్రాధాన్యత క్రమంలో వేయవచ్చు.బూత్‌ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తుండడంతో అందరూ ప్రశాంతంగా ఓటు హక్కును వినిమోగించుకునే అవకాశం ఉంది.




# కాంగ్రెస్‌లో చేరిన ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

చెన్నారావుపేట, మే 26, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సమూచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి, చౌళ్లతండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు బీసీ సెల్ మండల నాయకులు కాసాని కొంరయ్య, రెడ్డబోయిన శ్రీశైలం, విద్యాకమిటీ చైర్మన్ కాసాని రవి, కాసాని రాజాలు, మేడిపల్లి సంపత్, వెంకన్న, కంచ కుమార్, వెంకన్న, భూక్య రవీందర్, ఛత్రునాయక్‌తో పాటు 50మంది కార్యకర్తలు పార్టీ కార్యాల యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.ప్రతీ కార్యకర్తకు ప్రభుత్వ పథకాలు అందించి ఆదుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందె వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ కాసాని రమేష్, వట్టె తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, వట్టె శ్రీనివాసరెడ్డి, గుండ్లపెట్టి కర్ణాకర్ గౌడ్, బొమ్మెర కోమ్మాలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి

పర్వతగిరి, మే 26, ప్రభాతవార్త




ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు ఈస్ట్ జోన్ డిసిపి పి.రవీందర్ సోమవారం జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పర్వతగిరి హైస్కూల్‌లోని పోలింగ్ స్టేషన్స్ 138, 139 భద్రత ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో పట్టభద్రులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలింగ్ కార్యక్రమం సజావుగా కొన సాగేట్లు సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్‌లో మౌళిక సదుపాయల కల్పన సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపితో పాటు పర్వతగిరి ఎస్ఐ జి.వెంకన్న పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల వేళల్లో మార్పు

పోచమ్మ మైదాన్, మే 26, ప్రభాతవార్త

ప్రయివేటు విద్యాసంస్థలకు పోటీగా ప్రభుత్వ పాఠశాలలు ఇకపై ఉదయం 9 గంటలకే ప్రారంభం కానున్నాయి. గత ఏడాది రాష్ట్రంలోని ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలలు 9.30కి ప్రారంభం కాగా ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం నుంచి 9 గంటలకే ప్రారంభించనున్నట్టు విద్యాశాఖ నిర్ణయించింది. ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాలలు తిగిరి ఉదయం 9 గంటలకు ప్రారంభం కాగా ఉన్నత పాఠశాలలు 9,30 గంటలకు ప్రారంభం అవుతాయి. ముఖ్యంగా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లోని ప్రభుత్వ పాఠశాలలు మాత్రం ఉదయం 8.45 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే నడుపుతారని వెల్లడించారు.

## నేడు జనగామ జిల్లాలో 144సెక్షన్ అమలు

జనగామ టౌన్, మే 26 (ప్రభాతవార్త) :
ఈనెల 27వ తేదీన జరిగే వరంగల్ -నల్గొండ, ఖమ్మం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా జనగామ జిల్లాపరిధిలో 144సెక్షన్ అమలు చేస్తున్నట్లు జనగామ జిల్లా పోలీసు అధికారులు ఆదివరం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను ఈనెల 27వ తేదీ సోమవారం ఉదయం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు 144సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోలింగ్ బూత్‌ను తనిఖీచేసిన రూరల్ సీఐ



రఘునాథపల్లి, మే 26 (ప్రభాతవార్త) :
ఈనెల 27న జరిగే నల్గొండ, వరంగల్ ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లను ఆదివారం జనగామ రూరల్ సీఐ ఎలబోయిన శ్రీనివాస్‌యాదవ్ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి చర్యలు తీసుకున్నామని వారు వివరించారు. వారితోపాటు తహసీల్దార్ పురం యుగంధర్, ఆర్ఐ బలరాం తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు తరలించిన పోలింగ్ సామాగ్రి



పాలకుర్తి, మే 26 (ప్రభాతవార్త) :
పాలకుర్తి మండలకేంద్రంలో సోమవారం జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సామాగ్రిని పంపిణీచేసి ఏర్పాట్లను తహసీల్దార్ వెంకటేశం, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా వారితోపాటు పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ వసతి గృహాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, మే 26 (ప్రభాతవార్త) :
జనగామ జిల్లాలోని బీసీ వసతిగృహాల్లో ప్రవేశాలకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈసందర్భంగా జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి బి.రవీందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. జిల్లాకు చెందిన ఆసక్తి కలిగిన అభ్యర్థులు వసతిగృహాల్లో ప్రవేశాలకోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9492880366 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## కేయూ ఉద్యోగి కె.రామచంద్రరావు కనబడుటలేదు



ఎడ్యుకేషన్ కేయూ, మే 26 (ప్రభాతవార్త) :
కాకతీయ యూనివర్సిటీలో బోధనేతర సిబ్బందిగా పనిచేస్తున్న కె.రామచంద్రరావు శనివారం సాయంత్రం నుంచి కనపడుట లేదని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎవరికైనా కనబడినచో 98494 71896 ఫోన్‌నంబర్‌కు ఫోన్‌చేసి తెలువగలరని ఈసందర్భంగా వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వీడియో మార్ఫింగ్‌లపై కేయూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు



ఎడ్యుకేషన్ కేయూ, మే 26 (ప్రభాతవార్త) :
ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిపై మార్ఫింగ్ వీడియోలు ప్రచారం చేసునతన్న దుష్ట శక్తులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ కేయూ పోలీస్‌స్టేషన్‌లో వీడియోను మార్ఫింగ్‌చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్‌వి నేతలు సోషల్ మీడియా వేదికగా ఆదివారం ఫిర్యాదుచేశారు. ఈసందర్భంగా ఫిర్యాదును పోలీసులకు అందించిన అనంతరం స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌తో ఫోన్‌లో మాట్లాడి వీలైనంత త్వరగా తప్పుడు ప్రచారాలను ప్రచారకులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వి రాష్ట్ర సీనియర్, నాయకులు డాక్టర్ పాలమాకుల కొమురయ్య, కత్తెరపల్లి దామోదర్, బీఆర్‌ఎస్‌వీ కేయూ ఇన్‌చార్జి జెట్టి రాజేందర్, కందికొండ తిరుపతి, పిన్నింటి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



రఘునాథపల్లి, మే 26 (ప్రభాతవార్త) :
మండలంలోని నిడిగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994-95 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన ఆనాటి బాల్యస్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. మూడు దశాబ్దాలకు పలు జిల్లాల్లో ఉన్న బాల్య స్నేహితులు అదేపాఠశాలకు ఆదివారం చేరుకొని సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఒకరినొకరు కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. అనంతరం తమకు విద్యాభ్యాసం నేర్పిన ఆనాటి గురువు ఖాజా హసన్‌ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలోపూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యుల వివరాలను చెబుతూ పరిచయం చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎం.యాదగిరి, డి.శ్రీనివాస్, భాగ్యలక్ష్మీ, శ్రీనివాసులు, యాకుత్ అలీ, చంద్రశేఖర్, నాగరాజు, రమేష్, శ్రీనివాస్, అబ్బాస్, శ్రీకర్, విక్రమ్, ఉప్పలయ్య, కర్ణాకర్, రాజయ్య, రవి, సత్యనారాయణ, సంపత్కుమార్, చంద్రకళ, అనిత, హేమలత, మంగ, మంజుల, పుష్ప, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బాత్‌రూమ్ స్లాబ్ కూలి ఇద్దరు వర్కర్‌లకు గాయాలు





నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):
బోదులబండ గ్రామం నందు ఆదివారం ఒక ఇంటి బాత్‌రూమ్ నిర్మాణం చేసేందుకు సెంట్రింగ్ వేసి సిమెంట్ స్లాబ్ పోసే క్రమంలో సదరు సిమెంట్ స్లాబ్ ప్రమాదవశాత్తు కూలి క్రింద పడటంతో ఇద్దరు వర్కర్‌లకు తీవ్రంగా గాయాలైనాయి. గాయపడిన వర్కర్‌లలో షేక్.దస్తగిరి, షేక్.పాషా ఉన్నారు. గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్ వాహనంలో నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించి వైద్యచికిత్సలు జరిపారు.

## బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం



**-బౌద్ధ బిక్షువు శ్రీసిద్ధ రాకిత వెల్లడి**

నేలకొండపల్లి, మే 26 (ప్రభాతవార్త):
బౌద్ధ క్షేత్రాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బౌద్ధ బిక్షువు శ్రీసిద్ధ రాకిత వెల్లడించారు. బుద్ధ జయంతి వారోత్సవాలలో భాగంగా నేలకొండపల్లి లోని బౌద్ధస్తూపం వద్ద ఆదివారం బౌద్ధ బిక్షువు శ్రీసిద్ధ రాకిత ఆధ్వర్యంలో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్ధుని ప్రతిమ వద్ద ఆయన ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేసారు. ఈ సందర్భంగా శ్రీసిద్ధ రాకిత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక వనరులను పెంచుకోవడానికి మాత్రమే పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నాయని, బౌద్ధ ఆధ్యాత్మిక క్షేత్రాలను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని బౌద్ధ క్షేత్రాలను ఒక సర్క్యూట్‌గా ఏర్పాటు చేసి, నాగార్జునసాగర్‌ను కేంద్రంగా చేసుకుని బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేయాలని ఆయన చెప్పారు. అనేక బౌద్ధ క్షేత్రాలు ఆలనా,పాలనా లేకుండా ఉన్నాయని ఆయన ఆవేదన చెందారు. అట్టి బౌద్ధ క్షేత్రాలను ప్రభుత్వం అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ప్రతి బౌద్ధ క్షేత్రంలో ధ్యాన శిక్షణ కేంద్రాలను ప్రారంభించాలని ఆయన చెప్పారు. బౌద్ధ క్షేత్రాల వద్ద పర్యాటకులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన చెప్పారు. ధ్యానం మాత్రమే మనసును మాలిన్యాల నుంచి దూరం చేస్తుందని ఆయన చెప్పారు. గౌతమ బుద్ధుడు బోధించిన పంచశీల అష్టాంగ మార్గాల ద్వారా మంచి భావాలు కలుగుతాయని ఆయన చెప్పారు. ధ్యానం ద్వారా బౌద్ధం త్వరితగతిన వ్యాప్తి చెందించవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రీన్‌వే సొసైటీ అధ్యక్షుడు, బౌద్ధ ఉపాసకులు రవికుమార్, బుద్ధిస్టులు జానకిరామ్, వెంకటేష్, నవీన్, వినయ్, కోటి, రేణు, వెంకటేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

కామేపల్లి, మే 26 (ప్రభాతవార్త):
ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పట్టభద్రులను ఆదివారం కోరారు. నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. నిరుద్యోగులకు రాబోయే కాలంలో అత్యధిక ఉద్యోగ నోటిఫికేషన్‌లు రాబోతున్నాయని, అదే విధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రయోషన్‌లు, బదిలీలు, స్పౌజ బదిలీలు, 317 జీవో, కానిస్టేబుల్, పోలీస్ డిపార్ట్‌మెంట్ సంబంధించిన సమస్యలన్నీ కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అవుతాయని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని పట్టభద్రులందరూ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

## తల్లాడ మాజీ ఎంపిపి రాము మృతి

తల్లాడ, మే 26, (ప్రభాతవార్త)



తల్లాడ మాజీ ఎంపిపి కాంపల్లి రాము (42) ఆదివారం మృతి చెందారు. ఇంటి ఆవరణలో బావి ఉండగా దానికి విద్యుత్ మోటర్ మరమ్మత్తులు రావడంతో ఆయనే స్వయంగా చేస్తుండగా విద్యుత్‌షాక్‌కు గురై బావిలో పడి మృతిచెందారు. 2006 నుండి 2011 వరకు తల్లాడ ఎంపిపిగా టిడిపి నుండి విజయం సాధించారు. అయితే ఎంతో సౌమ్యుడిగా పేరున్న రాము మరణంతో స్వగ్రామం తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురంలో విషాదం నెలకొంది. రాముకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఈ ఏడాదిలోనే ఎంపిపిగా పనిచేసిన చల్లా రంగయ్య, వారం రోజుల క్రితం తొలి ఎంపిపి రాయల శేషగిరిరావు, ఆదివారం రాము మృతిచెందడంతో మండల పరిషత్ సిబ్బంది కూడా విషాదంలో ఉన్నారు.

# స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలి

**-సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం**

*నర్సంపేట, మే 26, (ప్రభాతవార్త)*

స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డం సదానందం అన్నారు. ఆదివారం పట్టణంలోని 2024 ఖరీఫ్ సీజన్లో ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసి, అన్ని రకాల పంటల విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు ఉచితంగా ఇచ్చి, 50 శాతం సబ్సిడీపై మినీ ట్రాక్టర్స్‌ని ఇవ్వాలని, అలాగే దళిత, గిరిజన సన్నకారు రైతులకు ఉచితంగా అందించాలని స్వామినాథన్ కమీషన్ అమలు పరుచాలని డిమాండ్‌తో నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి చిర్రా సూరి, జిల్లా కమిటీ సభ్యులు మైదం పాణి, ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి



వర్గ సభ్యులు గడ్డం సదానందం, లాల్, మనోహరచారి, రాజేందర్, శ్రీనివాస్, శ్రావణ్, మురళి, గోపి తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సదానందం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలోనే స్వామినాథన్ కమీషనర్ సిఫారుసులు అమలు చేసి రెండింతల ఆదాయం తెచ్చిపెడతానని హామి ఇచ్చి రైతులకు మోసం చేసిందన్నారు. స్వామినాథన్ కమీషనర్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేసి సాధించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. క్రిందటి ప్రభుత్వాలు అనేక దశాబ్దాల కాలం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, 40 శాతం పైగా సబ్సిడీతో ఇచ్చాయని తెలిపారు. కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని నాశనం చేయడానికి ఉన్న సబ్సిడీలు రద్దు చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సర్వరోగ నివారిణీలాగ రైతుబంధును చూపించి రైతులను మోసం చేసగించారని అన్నారు. కేవలం బ్యాంకుల్లో అప్పులు తీసుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా పథకాన్ని వర్తింప జేశాయి. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా అందరికి అని కొందరికి మాత్రమే వర్తింపచేస్తున్నది. ఆ విధంగా కాకుండా క్షేత్రస్థాయిలో సర్వే చేసి బ్యాంక్ రుణాలతో సంబంధం లేకుండా పంటల బీమా పథకాన్ని దాని ప్రీమియంను వెంటనే ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం వడ్లకు మాత్రమే 500 రూపాయలు బోనస్‌ను ఇస్తామనడం సరికాదని అన్ని రకాల ధాన్యాలకు బోనస్ ప్రకటించాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు 10వేల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని అందించాలన్నారు. ఈ నెల 30వ తేదిన మహేశ్వరం కేదరుకు సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తామని వాటి విజయవంతానికి సహకరించవలసిందిగా కోరారు.

## పక్కా సీసీ రోడ్లు పోశారు... సైడు బర్మలు పోయడం మరిచారు

*నల్లబెల్లి, మే 26, (ప్రభాతవార్త)*



గత బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లను ఏర్పాటు చేసి గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగించారు. ఈ నేపథ్యం లో మండలంలోని అన్ని గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినప్పటికి సైడు బర్మ లు పోయకపోవడంతో ఈ రహదారులు ప్రమాదాలకు అడ్డాలుగా మారడంతో పాటు ధ్వంసమయ్యే ప్రమాదం ఉంది మండలంలోని 29 గ్రామపంచాయతీల పరిధిలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పరిచేవిధంగా అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం గతప్రభుత్వం యుద్ధ ప్రాతిపాదికన చేపట్టినప్పటికి ఈ రోడ్డు నిర్మాణం పనులు పూర్తయి సుమారు రెండు సంవత్సరాల కాలం పూర్తవుతున్నప్పటికి సీసీ రోడ్లకు ఇరువైపులా సైడు బర్మలు పోయకపోవడంతో రాత్రి వేళ పాదాచారులు, వాహనదారులు, తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ రోడ్డు పక్కనే పడిపోతున్నారు. దీంతో తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రి పాలు అవుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులు సైడు బర్మలు లేకపోవడం మండలంలోని చాలా గ్రామాల్లో కనిపిస్తుందని, మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఏదేమయినప్పటికి సంబంధిత అధికారులు వెంటనే ఈ సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టి పక్కా సీసీ రోడ్లకు ఇరువైపుల సైడు బర్మలు పోయించి పక్కా రోడ్లను కాపాడటంతో పాటు పాదాచారులను వాహనదారులను ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## యువతి అదృశ్యం పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి

*నల్లబెల్లి, మే 26, (ప్రభాతవార్త)*

22 సంవత్సరాల యువతి ఇంటి నుండి బయటికి వెళ్లి అదృశ్యమైన సంఘటన మండలంలోని గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. యువతి తండ్రి పనికర సారయ్య, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పనికర సారయ్య కూతురు మమత ఈ నెల 20వ తేదిన ఉదయం 7 గంటలకు నర్సంపేట పట్టణానికి వెళ్లి డ్రెస్సులు కొనుక్కొస్తానని చెప్పి వెళ్లిన యువతి ఆ రోజు రాత్రి వరకు ఇంటికి తిరిగి రకపోడంతో యువతి తల్లిదండ్రులు తెలిసిన వారు, బందువుల ఇంట్లో వాకాబు చేసినప్పటికి ఆచూకి దొరకక పోవడంతో స్థానిక పోలీస్టేషన్‌లో ఆదివారం యువతి తండ్రి సారయ్య ఫిర్యాదు చేయడంతో పాటు ఫిర్యాదులో నర్సంపేట మండలంలోని సర్వాపురం గ్రామానికి చెందిన పవన్ అనే వ్యక్తిపై అనుమానం ఉందని పేర్కొనడంతో స్థానిక ఎస్ఐ రామారావు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

*చెన్నారావుపేట, మే 26, (ప్రభాతవార్త)*

రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు బోనస్ యాసంగిలోనే ప్రారంభించాలని బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రుణమాఫి అన్నారు. రైతులకు బోనస్ అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్నవడ్లు, దొడ్డువడ్ల పేరుతో మోసం చేస్తుందన్నారు. యాసంగిలో రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్యం కాంటాలు కాకా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సగంకు పైగా రైతులు మధ్య దళారులకే ధాన్యం విక్రయాలు చేసుకుంటున్నారని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేయటం పద్దతి కాదని అన్నారు.

## హనుమాన్‌స్వాముల పాదయాత్ర

*నెక్కొండ, మే 26, (ప్రభాతవార్త)*



నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు ఆదివారం భద్రచలానికి పాదయాత్ర ద్వారా మాలవిరమణకు వెళుతున్నారు. ఇందులో గురుస్వాములైనటువంటి కోలా ప్రవీణ్‌స్వామి, అక్కినపల్లి వెంకటస్వామి, అన్నినపల్లి సిద్దార్థస్వామి, కూస సాంబ, నర్సయ్యస్వామి, మురుసు ప్రేమాకర్‌స్వామి, ముడుసు సిద్దుస్వామి, శివాజీ స్వామి, దొనికిల రమేష్‌స్వామి, తోట దుర్గయ్యస్వామి, ముడుసు ప్రశాంత్‌స్వామి, దనియాల కన్నయ్యస్వామి, మండల మహేష్‌స్వామి ఈపాదయాత్ర ద్వారా భద్రచలంకు వెళుతున్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

*నర్సంపేట, మే 26, (ప్రభాతవార్త)*



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి పట్టభద్రులంతా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నర్సంపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్‌కే షఫిక్ అన్నారు. పట్టణంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్‌కే షఫిక్ మాట్లాడుతూ నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, నిరుద్యోగులకు రాబోయే కాలంలో అత్యధిక ఉద్యోగ నోటిఫికేషన్లు రాబోతున్నాయని, అదేవిధంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి ప్రమోషన్లు, బదిలీలు, స్పౌజు బదిలీలు, 317 జీవో, కానిస్టేబుల్, పోలీస్ డిపార్టుమెంట్ సంబంధించిన సమస్యలన్ని కూడా సాధ్యమైనంత త్వరలో పరిష్కారం అవుతాయని సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రజలందరు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గద్ద అకిల్, మహమ్మద్ సల్మాన్, రబ్బాని, అరుణ్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే

*నెక్కొండ, మే 26, (ప్రభాతవార్త)*

నెక్కొండ మండల కేంద్రంలో కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి దంపతుల 50వ వివాహ మహోత్సవ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల శ్రీపాల్ రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, కొల్లి సుబ్బారెడ్డి, మదాటి శ్రీనివాస్, రావుల మహిపాల్ రెడ్డి, పోలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దిలీప్, మెట్టు నరసింహ రెడ్డి, వజ్రాల వెంకట్ రెడ్డి, ముప్ప వెంకటేశ్వర్ రెడ్డి, చల్ల పాపిరెడ్డి, ప్రభాకర్ రావు, బత్తుల సుబ్బారెడ్డి, కొల్లి కృష్ణా రెడ్డి, చినూరి కార్తీక్ పాల్గొన్నారు.



# సేవా సంపన్నుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

దాతృత్వానికి కేరాఫ్‌గా నిలిచిన ధీశాలి...
తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు విద్యార్థుల ఉన్నత విద్యకు సాయం
ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్న రాజ్యసభ సభ్యుడు

ఖమ్మం, మే26, ప్రభాతవార్త: ఆయన మనసు ఆకాశమంత సువిశాలమైంది. దాతృత్వంలో భూదేవి అంత పెద్దది. ఎదుటి వారు కష్టాల్లో ఉన్నప్పుడు ఆయన చూపే ఆత్మీయత ఆయన దాతృత్వం ఎల్లలు ఎరుగనిది. జీవితంలో కష్టాలంటే ఏమిటో కండ్లారా చూసి, పట్టుదల క్రమశిక్షణతో ఒక్కోమెట్టూ ఎదుగుతూ అత్యున్నత స్థితికి చేరుకున్న ఆయన నేటికి పేదవాడి కష్టాలను చూస్తే చలించిపోతారు. అందుకే ఆయన వ్యాపారం చేసినా, రాజకీయాలు నెరిపినా నిష్కామయోగిలా, సేవా సంపన్నుడిగా కీర్తి గడిస్తున్నారు. ప్రతిది స్వార్థమయం అయిన నేటిరోజుల్లో ఇంతటి సుగుణాలున్న వ్యక్తి ఖమ్మంలో ఎవరున్నారో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. అవును ఆయనే ఎంపీ రాజ్యసభ సభ్యులు, గాయత్రి గ్రానైట్స్ అధినేత, నిగర్వి,దార్శనికుడు వద్దిరాజు రవిచంద్ర అలియాస్ గాయత్రి రవి, అలియాస్ రవన్న, ఇప్పటికే లెక్కలేనన్ని సేవా కార్యక్రమాలకు తన వంతుగా సాయం అందిస్తూ వస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తాజాగా మరోసారి తన మానవత్వం చాటుకుని తనలోని దార్శనికత,సేవా తత్పరతకు హద్దులేవని చాటుకున్నారు. అంతు చిక్కని వ్యాధితో అనతికాలంలోనే తల్లిదండ్రులను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న ఇద్దరు విద్యార్థులను చేరదీసి వారి ఇంటర్ విద్యకు అవసరమైన డబ్బులు చెల్లించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు కురిపిస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

**- అనతికాలంలోనే విధివంచితులైన అన్నదమ్ములు -**

ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామానికి చెందిన మొగిలిశెట్టి శ్రీనివాసరావు, విజయలక్ష్మి దంపతులకు ఇద్దరు (శశి అభినయ్, పవన్ విలాస్)కుమారులున్నారు. వృత్తిరీత్యా మొగిలిశెట్టి శ్రీనివాసరావు ఆరోగ్యాన్ని కుంగదీసింది. వ్యాధి వచ్చిన నాటి నుండి పలు హాస్పిటళ్లలో వైద్యం చేయించినా ఫలితం లేకుండా పోయింది. అసలే పెద కుటుంబానికి చెందిన శ్రీనివాసరావు ఆరోగ్యం బాగు చేయించుకునేందుకు గాను హాస్పిటళ్ల ఖర్చుకు చేతిలో ఉన్న కొన్ని డబ్బులు కూడా హారతి కర్పూరంలా కరిగిపోయాయి. ఈ క్రమంలోనే ఇటీవల కొన్నేళ్ల కిందట శ్రీనివాసరావును మృత్యువు కబళించింది. భర్త



చనిపోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న విజయలక్ష్మి తన ఇద్దరు కుమారులను చదివించుకునేందుకు పడరాని పాట్లు అన్నీ పడింది. కానీ రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబంలో మరో పెద్ద విషాదానికి గురైంది. ఎదిగి వస్తున్న ఇద్దరు చిన్నారులకు అండగా ఉన్న వారి తల్లి కూడా అంతు చిక్కని వ్యాధిలో మృత్యువుతో పోరాడి 2020లో తనువు చాలించింది. అంతే ఇక ఆ కుటుంబంలో కారు చీకటి అలముకున్నది. ఇద్దరు చిన్నారులు దిక్కులేని వారయ్యారు. నాయనమ్మ, తాతయ్య దగ్గర వారిని సాకే స్థోమత లేకపోవడంతో తనికెళ్ల గ్రామంలోని వారి అమ్మమ్మ, తాతయ్య తొగరు కృష్ణవేణి, గోపాలరావు వీరద్దరినీ చేరదీశారు. వారు కూడా నిరుపేదలే కావడంతో ఇద్దరు పిల్లల భవిష్యత్తు అందకారంలో పడింది. ఆర్థికసాయం అందించే వారు లేక ఇద్దరూ వారి పోషణకోసం ఓ దుకాణంలో గుమస్తాలుగా చేరాలని ఆలోచిస్తుండగా సరిగ్గా ఇదే సమయంలో తనికెళ్లకు చెందిన సీనియర్ జర్నలిస్టు ఆకుతోట ఆదినారాయణ ద్వారా విద్యార్థుల సమస్య తెలుసుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తనదైన శైలిలో స్పందించారు.

**-అమ్మానాన్న లేని లోటు తీర్చిన ధీశాలి వద్దిరాజు రవిచంద్ర -**

ఎదుటి వారి కష్టాలను చూసి చలించిపోయే గుణమున్న ఎంపీ వద్దిరాజు ఇద్దరు విద్యార్థులు దిక్కులేని వారు అయ్యారన్న సమాచారం తెలుసుకుని వారిని చేరదీశారు. ఈ క్రమంలోనే ఆ ఇద్దరిలో పెద్దవాడైన శశి అభినయ్, చిన్నవాడైన పవన్ విలాస్ ఇంటర్ విద్యను పూర్తి చేసేందుకు తాను అండగా నిలిచారు. అందుకు గాను ఒక్కొక్కరికి రూ.1.60లక్షల చొప్పున ఇద్దరికి కలిపి రూ.3.20లక్షల ఖరీదైన ఫీజు చెల్లించి ఖమ్మంలోని రెజొనెన్స్ కాలేజిలో చదివించారు. ఇద్దరు విద్యార్థులకు అమ్మానాన్న లేని లోటు తీర్చారు. కాగా ఇద్దరు విద్యార్థుల్లో పెద్దవాడు ప్రస్తుతం బీటెక్ మూడో సంవత్సరం చదువుతుండగా, చిన్నవాడు పవన్ విలాస్ ప్రస్తుతం ఇంటర్ సెకండియర్ పూర్తి చేశాడు. ఇద్దరు విద్యార్థులకు కూడా ఒకరు 956 మార్కులతో, మరొకరు 910 మార్కులతో ఇంటర్ విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించి ఎంపీ వద్దిరాజు ఆశయాన్ని నిలబెట్టారు. ఈ మేరకు ఆదివారం విద్యార్థుల కాలేజి ఫీజును ఎంపీ వద్దిరాజు చెల్లించారు. ఈసందర్భంగా వారిద్దరు ఎంపీ వద్దిరాజును రవిచంద్రను కలిసిన సందర్భంగా వారిని ఆశీర్వదించారు. రాబోవు రోజుల్లో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి ఎదుటివారికి ఆదర్శంగా నిలవాలని ఆ అన్నదమ్ములకు ఎంపీ సూచించారు. తల్లిదండ్రులు లేకపోయినా వారి భవిష్యత్తు కారుచీకట్లో కలిసి పోకూడదన్న ఎంపీ వద్దిరాజు ఆశయానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వివిధ సామాజిక వర్గాల ప్రతినిధులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కాగా ఇద్దరు విద్యార్థులకు చక్కని విద్యను అందించిన రెజొనెన్స్ విద్యాసంస్థల అధినేత శ్రీధర్‌కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. కాగా తమ భవిష్యత్తుకు బాటలు వేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్రసార్ సాయం జీవితాంతం గుర్తుంచుకుంటామని ఆ ఇద్దరు అన్నదమ్ములు మీడియా ప్రతినిధులకు తెలిపారు. కష్టాల్లో ఉన్న మాకు అమ్మానాన్న లేని లోటు తీర్చారని వారు కొనియాడారు. వద్దిరాజు రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

**- అనాథలుగా మారకూడదనే నా ఆలోచన ... ఎంపీ వద్దిరాజు రవిచంద్ర -**

తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలు అనాథలుగా మారిపోయి, వారి భవిష్యత్తు అందకారం కాకూడదన్న భావనతోనే వారి ఇంటర్ విద్యకు సాయం అందించాను. వీరిలాగే బాల్యంలో ఎవరూ ఇబ్బందులు పడకూడదు. చదివించే వారు లేక గుమాస్తాలుగా, క్లర్కులుగా,ఉపాధి మార్గం చూపేవారు లేక బంగారు భవిష్యత్తు బలిపీఠం ఎక్కకూడదనే నా సాయం అందించాను. సమాజంలో మనం ఎదుటివారికి చేసే సాయం మన కుటుంబానికి శ్రీరామరక్షలా ఉంటుంది. మనం బతుకుతూ ఎదుటివారిని బతికిద్దాం అదే నిండు జీవితానికి అర్థం పరమార్థం.

**- అమ్మానాన్న లేటు తీర్చారు... శశిఅభినయ్ -**

అమ్మానాన్నలను కోల్పోయి అనాథలుగా మారిపోయేలా ఉన్న మా జీవితంలో విద్యను అందించి ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు బాటలు వేసిన మనసున్న దేవుడు వద్దిరాజు రవిచంద్ర సహాయం మర్చిపోలేము. మా జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా ఆయనను గుర్తుంచుకుంటాము. ఆయన అండతోనే ఇంటర్ పూర్తి చేశాము. ఎంపీ గారి స్ఫూర్తితో ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించాము. ఉన్నత స్థాయికి చేరుకుంటాం - పవన్ విలాస్ -ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాకు పునర్జన్మను ప్రసాదించారు. తల్లిదండ్రులను కోల్పోయి చదివించే వారు లేక అనాథలుగా మారిపోతామనుకున్న మాకు అండగా నిలిచారు. ఆయన మేలు జన్మలో మరిచిపోలేము.ఎంపీ మాకు కొండంత అండగా నిలిచారు. మేము కూడా పెద్దయ్యాక మాలాంటి అనాథలకు సాయం చేస్తామని ఎదుటి వారి కష్టాలను పంచుకుంటామన్నారు.

---

# గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డు కుంటున్న జిల్లా పోలీసులు

- మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో రూ.2.58 కోట్ల విలువైన 1035 కేజీల గంజాయి స్వాధీనం
- గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మే 26 - ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారితో సమన్వయం పాటిస్తూ సమాచారాన్ని సేకరిస్తూ నిషేదిత గంజాయి రవాణాను అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగా శనివారం జిల్లాలోని మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకొని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. భద్రాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూనవరం రోడ్‌లో ఆర్‌టీపీ ఆఫీస్, ఎదురుగా భద్రాచలం ఎస్సై విజయలక్ష్మీ, తన



సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా రెండు వాహనాలలో తరలిస్తున్న 427 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.1,06,58,000 ఉంటుంది. ఈ గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మోతుగూడెం, సూకుమామిడి నుంచి ఏడుగురు వ్యక్తులు రెండు వాహనాల్లో ప్లైవుడ్ షీట్స్ మాటున హైదరాబాద్ మూసాపేటకు తరలిస్తూ



పోలీసులకు పట్టుబడనాదరు. అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగారెడ్డిగూడెం రోడ్‌లోని సాయిబాబా టెంపుల్ వద్ద ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక బోలేరో వాహనంలో నలుగురు వ్యక్తులు పనసకాయల లోడుగా భావించే విధంగా వెనుకభాగంలో 359 కేజీల గంజాయిని దాచిపెట్టుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం



అల్లూరిసీతారామరాజు జిల్లా దారకొండ గ్రామం నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.89,83,000 ఉంటుంది. అశ్వాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై తిరుపతి తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు నుంచి ప్రత్యేకంగా ఒక ప్రైవేట్ బస్సులో వెనుక లగేజీ క్యాబిన్ లోపల భాగంగా కట్ చేసి బస్సులోపల సీట్ల కింద భాగాన్ని అరల వలే కట్ చేసి 249 కేజీల గంజాయిని అమర్చి హైదరాబాద్‌కు తరలిస్తుండగా అశ్వాపురం పోలీసులు పట్టుకోవడం జరిగింది. దీని విలువ సుమారు రూ.62,07,500 ఉంటుంది. ఈ మూడు ఘటనలలో సుమారుగా రూ.2,58,48,500 విలువ గల 1035 కేజీల నిషేదిత గంజాయిని స్వాధీనం చేసుకొని రవాణాకు ఉపయోగించుకొని వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైంది.

# మండుటెండల్లో బతుకు పోరాటం

**-ఎర్రటి ఎండలో తాటిముంజలు విక్రయిస్తున్న మహిళలు**

**-తాటిముంజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది**

**-తాటిముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలు**

*మహబూబాబాద్,మే26,ప్రభాతవార్త*

గత నెల నుండి ఎండలు మండిపోతున్నా మండుటెండలను సైతం లెక్కచేయకుండా బుక్కెడు బువ్వ కోసం ప్రాణాన్ని పనంగా పెట్టి తాటిముంజలను విక్రయిస్తున్నారు. జిల్లాలోని చుట్టూప్రక్కల మండలాలు, గ్రామాల నుండి ప్రజలు ఉదయాన్నె తాటి ముంజలను తీసుకొచ్చి



పట్టణంలోని అండర్‌బ్రిడ్జికి ఇరువైపులా విక్రయిస్తూ జీవనాన్ని గడుపుతున్నారు. చిరువ్యాపారులకు రోజుకు రూ.500 నుండి 1000దాకా వస్తాయని చెబుతున్నారు. ఎండలో వడగాలులతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి యేడాది ఇదే రీతిలో కేవలం మూడు నెలలు మాత్రమే ముంజలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రభుత్వం ఆలోచించి ఈ మూడునెలలకు జిల్లాకేంద్రంలో చిన్నపాటి షెడ్డు నిర్మించి ఇవ్వాలని వారు కోరుతున్నారు.

**తాటిముంజలతో అనేక లాభాలు:**

తాటి ముంజలను తినడం వలన అనేక లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ ముంజలు తినడం వలన కీళ్ల నొప్పులకు ఉపశమ నం లభిస్తుందన్నారు. చర్మం సురక్షితంగా ఉండడంతో పాటు మొటిమలు, మచ్చలు ఏర్పడవన్నారు. జీర్ణ సమస్యలు ఉన్నవారు ముంజలను తీసుకోవడం వలన సమస్య నుండి బయట పడొచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల శరీరం చల్లగా మారి వేసవి తాపం నుండి బయటపడొచ్చని అంటున్నారు. తాటి ముంజల్లో ఫైబర్ పుష్కలంగా ఉండడంతో అది మలబద్దకాన్ని తగ్గిస్తుంది.

## పట్టభద్రుల ప్రసన్నానికి...నేతల పాట్లు

*పరకాల-ప్రభాతవార్త:*

హోరాహోరీగా సాగిన పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో బ్రేక్ పడింది.మైకులు మూగబోయాయి.వీధుల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొంది.సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు జరగనున్నాయి.అభ్యర్థులు ప్రలోభాలకు తెరలేపారు.అన్ని అవకాశాలను వినియోగించుకుంటున్నారు.ఆయా ప్రాంతాల్లో జోరుగా నగదు పంపిణీ గుట్టుగా సాగిపోతోంది.పట్టభద్రుల శాసనమండలి స్థానం ఎవరికి దక్కుతుందనే సర్వత్రా ఆసక్తి నెలకొంది.ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారాలు నిర్వహించారు.రాజకీయ పార్టీల అభ్యర్థులు అటు స్వతంత్ర అభ్యర్థుల మధ్య పోటీ హోరాహోరీగా నడుస్తోంది.నిలిచిన వారంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు.

**కూల్‌గా ఓట్లడుగుతున్నారు :** పట్టభద్రుల ఓటర్లకు రూ.500 నుంచి రూ.1000 పంపిణీ చేస్తున్నారు.సంబంధించిన పట్టభద్రుల ఇంటింటికి పంపిణీ ఇప్పటికే పూర్తయింది.ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ..దండిగా పంచారు.గల్లీ రాజకీయం తెరపైకి వచ్చిన్నట్లుగా రసవత్తరంగా సాగుతుంది.పట్టభద్రులకు ఇంటింటికి వెళ్లి ఓటుకు రూ.500 నుంచి రూ.1000 పంచిపెట్టారు.ఉన్న నాయకులు భారీగా ఖర్చుపెడుతుంటే పార్టీ నుంచి నిధులు అందని అభ్యర్థుల్లో నిరుత్సాహం అలముకుంది.

## కష్టాలను ఎదుర్కొన్నవాడే నిజమై కమ్యూనిస్టు

**- మణుగూరు మండల రాజకీయ క్లాసులో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 26 :*

అన్ని వర్గాల పేదల కోసం సీపీఎం పని చేస్తుందని, కష్టాలను ఎదుర్కొన్నవాడే నిజమైన కమ్యూనిస్టు అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో నిర్వహించిన సీపీఎం మండల రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గొని మాట్లాడారు. దేశంలో సీపీఎం పార్టీది త్యాగాల చరిత్ర అన్నారు. ఈ దేశాన్ని అత్యధిక కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ స్వతంత్ర పోరాట ఫలితాలను ప్రజలకు అందకుండా చేసిందన్నారు. బూర్జువ పార్టీలు అన్ని ప్రజలను దోపిడి చేస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, దామల్ల లెనీన్‌బాబు, సత్రసల్లి సాంబశివరావు, బొల్లం రాజు, పిట్టల నాగమణి, నందం ఈశ్వర్‌రావు, నర్సింహారావు, పాపారావు, ఉప్పలయ్య, సత్యావతి, శంకర్, రాజు, యుగంధర్, భూషణం, పద్మ, గౌరి తదితరులు పాల్గొన్నారు.



## అభ్యర్థుల్లో టెన్షన్...టెన్షన్

*పరకాల-ప్రభాతవార్త:*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో గెలుపుపై ఎవరిధీమా వారు వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ దఫా 52మంది అభ్యర్థులు బరిలోకి దిగడంతో ఎవరికి విజయావకాశాలు ఎక్కువ అన్న దానిపై అభ్యర్థులు తర్జనభర్జన పడుతున్నారు.ఇప్పటికే చాంతాడులా బ్యాలెట్ పేపర్ ఉండటంతో అభ్యర్థులు ఎవరికి ప్రాధాన్యత ఓటు వేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది.దీంతో అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు.చివరి నిమిషంలో ఓటర్లు ఎటువైపు మొగ్గిపోతారోనని ఆందోళన చెందుతున్నారు.మరోపక్క ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత కూడా అభ్యర్థులు గుంభనంగా ప్రచారం నిర్వహించారు.తమ విజయావకాశాలను పెంచుకునేందుకు అన్ని రకాల శక్తులను ఒడ్డారు.ఎవరికి వారు తమకు అనుకూలమైన వర్గంతో సంప్రదింపులు జరుపుతూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు.ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బిఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డితో పాటు స్వతంత్ర అభ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహించారు.వీరిలో ఎవరిది గెలుపు అన్నది పార్లమెంట్ ఎన్నికల ఫలితాల అనంతరం తేలనుంది.వీరంతా ఓటరు మహాశయులు ఎటువైపు మొగ్గుచూపుతారోనని టెన్షన్‌లో ఉన్నారు.

## రెండున్నర క్వింటాళ్ల గంజాయి పట్టివేత

*అశ్వాపురం,మే26,ప్రభాతవార్త.*

ప్రైవేటు బస్సు క్యాబిన్ డిక్కీకింద ఎలాంటి అనుమానం రాకుండా ఒరిస్సా నుండి హైదరాబాద్ తరలిస్తున్న రెండున్నర క్వింటాళ్ల గంజాయిని ఆదివారం మండలపరిధిలోపి సీతారామపురం వద్ద అశ్వాపురం పోలీసులు పట్టుకున్నారు.పట్టుబడ్డ గంజాయి విలువ సుమారు 66లక్షల రూపాయలు వుంటుందని పోలీసులు తెలిపారు.బస్సును సీజ్‌చేసి గంజాయిని స్వాధీనపర్చుకొని దానిని తరలిస్తున్న మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన నరేష్‌రెడ్డి రవీందర్‌రెడ్డి భరత్ కుమార్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు.బస్సును తనిఖీచేసిన వారిలో ఎస్సై తిరుపతిరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విశాఖపట్నంకు చెందిన ఎస్.అనంతరావు, శ్రీలక్ష్మి దంపతులు రూ.1లక్ష విరాళం అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరాజుకు అందజేశారు. శ్రీస్వామిని దర్శించుకున్న అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## గుండెపోటుతో మహిళ మృతి

*కురవి,మే26,ప్రభాతవార్త*



మండలంలోని కందికొండ గ్రామ సిపియం గ్రామకమిటీ నాయకులు అంబడిపూడి నర్సయ్య-ధనమ్మ కూతురు అనిత గుండెపోటుతో ఆదివారం మరణించింది. విషయం తెలుసుకున్న మండలపార్టీ నాయకులు నల్లపు సుధాకర్ నాయకులతో కలసి ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనిత మరణం ఆమె కుటుంబానికి తీరని లోటన్నారు. నర్సయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, కుర్ని రాములు, శ్రీను, మల్లమ్మ, విశాఖ తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఓటమి ఖాయం

**-సిపియం కేంద్రకమిటీ సభ్యులు నాగయ్య**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే26,ప్రభాతవార్త*




ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో బిజెపా ఓటమి ఖాయమని సిపియం కేంద్రకమిటీ సభ్యుడు జి.నాగయ్య అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవతార పురుషునిగా మోడిని దేవుడే భూమ్మీదకు పంపాడని మోడి, బిజెపి నేతలు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. హిందువులను రెచ్చగొట్టి ఓట్లు దండుకునే ప్రయత్నం చేశారని అయినా ప్రజలు బిజెపిని నమ్మలేదని త్వరలో జరిగే ఓట్ల లెక్కింపులో తగిన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో కమ్యూనిస్టులు బలమైన శక్తిగా ఎదిగే అవకాశం ఉందని దానికి ప్రజలు, మేధావులు, కమ్యూనిస్టులు బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దానికి అనుగుణంగా ప్రజా సమస్యలపై ప్రతి సిపియం కార్యకర్త ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, ఆకుల రాజు, సూర్నపు సోమయ్య, అలువాల వీరన్న, సమ్మెట రాజమౌళి, బానోత్ సీతారాం, దుడ్డెల రామ్మూర్తి, కుర్ర మహేష్, మంద రాజన్న, కుంట ఉపేందర్, పాపారావు, మోహన్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*మహబూబాబాద్,మే26,ప్రభాతవార్త*



మున్సి పాలిటి పరిధిలోని శ్రీరామకృష్ణ విద్యాల యంలో 1989-90 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 34ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరికొకరు పలకరించుకున్నారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. పాఠశాలలో నాడు జరిగిన జ్ఞాపకాలను నెమరువేసుకొని సంతోషంగా గడిపారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, మహేందర్, రాజేశ్వర్‌రావు, కనకయ్యలను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోనగిరి ప్రసాద్, రోలకంటి ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, రవి, నాగేశ్వర్‌రావు, యాద శ్రీనివాస్, వెంకటసుబ్బయ్య, భాగ్యలక్ష్మి, వినీలరాణి, నిత, లలిత, అనురాధ, రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారినికి ప్రజల తరుపున పోరాటం చేస్తాం



నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త

ప్రజాక్షేత్రంలో ప్రజల తరుపున ప్రజాసమస్యల పరిష్కారానికి బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని మహబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లోని పట్టభద్రులను గుర్తించి అందచేస్తున్న పోల్‌చిట్టీల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.ఈ నేపద్యంలో అప్పటికే సాయిత్రం 4గంటలు కావస్తున్నప్పటికి,పార్టీ పని ఒత్తిడిలో భోజనం చేయాల్సిన సమయం మర్చిపోయినా ఏమాత్రం అలసట చెందకుండా ఓపికతో ఆకలితీర్చకొవడానికి భోజనం చేస్తు సరదాగ మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజలకోసం సంక్షేమం, అభివృద్ధి కోసం మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ముందుచూపుతో ప్రజలకు ఉపయోగపడే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఇప్పటికి, ఎప్పటికైనా అయనే దక్కుతుందన్నారు.కాంగ్రేస్ పాలనతో ప్రజలకు సంక్షేమాలపై ఆశలు వదులుకుని విసుకు చెందడం మొదలైందన్నారు. ప్రజలందరూ ఇప్పుడు కేసిఆర్‌ను గుర్తుకు తెచ్చుకుంటున్నారన్నారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో నట్టభద్రుల మద్దతు బిఆర్ఎస్‌కే ఉందని ఇందులో ఏమాత్రం సందేహం లేదన్నారు. పదవిలో ఉన్నా లేకపోయిన తాను మాత్రం నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రజాసమస్యలపై నిత్యం అందుబాటులో ఉంటూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకట్‌రెడ్డి,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,యూత్ విభాగం నాయకులు చిర్ర యాకాంత్ గౌడ్,సందీప్ పటేల్,ఎడ్ల మహేష్,కారెం ప్రశాంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.




## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఇనుగుర్తి, మే 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్‌లో గత 40సంవత్సరాల క్రితం 1984..85 విద్యా సంవత్సరంలో విద్యనభ్యసించిన 10వ తరగతి విద్యార్థులు ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఒకే చోటుకు చేరిక బాల్య మిత్రులందరూ తమతమ వ్యక్తిగత విషయాలను ఒకరికొక్కరు వేదికద్వారా తెలుపుకుంటూ హాయిగా,సరదాగా గడిపారు. మండల కేంద్రంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గురువు వంజాల సత్తయ్యను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దీకొండ వెంకన్న, ఒద్దిరాజు శ్రవణ్‌కుమార్,పోలోజు వెంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, రఘువాచార్యులు, ఉమ్మగాని రవీందర్, వెంకన్న, ఉప్పలయ్య, పురుషోత్తం రెడ్డి,బైరు సత్యనారాయణ, గీతా, సునిత, బాగ్యమ్మ, సంద్యారాణిలతోపాటు పలువురు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని అదుకుంటాం : మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్

నెల్లికుదురు, మే 26, ప్రభాతవార్త

మృతుని కుటుంబానికి కాంగ్రేస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉండి అదుకుంటామని మాజీ కేంద్రమంత్రి బలరాంనాయక్ అన్నారు.ఇటీవల మండల కేంద్రానికి మండల కిసాన్‌సెల్ అధ్యక్షులు సలుగు పూర్ణచందర్ మృతిచెందటంతో ఆదివారం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి,మాజీ జడ్పిటీసిఎచ్ వెంకటేశ్వర్లుతోపాటు పలువులు నాయకులతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మృతుని చిన్న పిల్లలకు తాము విద్యాభ్యాసాలు చెప్పిందంకోసం ప్రత్యేక చోరువతీసుకోనున్నామని,అదే విదంగా కుటుంబానికి ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, నెల్లికుదురు మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి యాకయ్య,నెల్లికుదురు పట్టణశాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,నాయకులు వరిపెల్లి ఉప్పలయ్య,గోవర్ధన్,గడ్డం అరుణ్‌కుమార్,చట్ల యాకయ్య,ఆకుల కొంరెల్లి,ఆకుల నర్సయ్య, అజ్జరలీ, గుగులోతు యాకుబ్,వెన్నం క్రాంతి,బోజ్యా నాయక్,రవి,



## స్వంత ఊరిని మరువకూడదు

చిన్నగూడూరు,మే 26,ప్రభాతవార్త

మనం ఏస్థాయిలో ఉన్న పుట్టిన ఊరును మరువకూడదనే సామెతను వంటబట్టిచుకున్న జనగాంలో డిప్యూటీ ఈఈగా ఉద్యోగం చేస్తున్న మండలంలోని విస్సంపల్లి గ్రామానికి చెందిన కంచనపల్లి ఉపేందర్ గ్రామానికి వీధి కుర్చీలను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే విస్సంపల్లి గ్రామంలో తమ పూర్వీకుల జ్ఞాపకార్థం స్వంత ఊరు దైవంతో సమానమని భావించి తన వంతుగా గ్రామానికి పదిమంది ఒకదగ్గర కూర్చొని మాట్లాడుకునే వీలుగా కంచనపల్లి ఉపేందర్-రజితకుమారి దంపతులు గ్రామానికి బేంచిలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ కోఆర్డినేటర్ మంగపతిరావు, కాలునాయక్, దయానంద్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి బస్టాండ్ 'లీజ్' స్థలాలను స్వాధీనం కోసం ప్రభుత్వం సిద్ధం

### -నేలకొండపల్లి ఆర్‌టిసి బస్టాండ్ 'లీజు' స్థలం స్వాధీనం -గేట్లకు తాళ్ళాలు, సీజ్ వేసిన ఆర్‌టిసి అధికారులు

నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్త:

గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ప్రయివేట్ వ్యక్తులకు 'లీజు'లకు ఇచ్చిన ఆర్‌టిసి బస్టాండ్ స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం చర్యలకు సిద్ధమైంది. దీంట్లో భాగంగానే రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధి లోని నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఆర్‌టిసి బస్టాండ్‌ను తిరిగి పునరుద్ధరించే చర్యలలో భాగంగా 'లీజు' గడువు ముగిసిన స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ లోని ప్రయివేట్ ఫంక్షన్‌హాల్ స్థలంను ఖమ్మం టిఎస్ఆర్‌టిసి అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. సదరు హంక్షన్‌హాల్ లోకి ఎటువంటి అనుమతి లేకుండా ఇతరులు ఎవ్వరు లోనికి ప్రవేశించకుండా సదరు ఆర్‌టిసి అధికారులు 'గేట్ల'కు తాళ్ళాలు వేసి 'సీజ్' చేసారు. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఆర్‌టిసి బస్టాండ్ స్థలాలను ప్రయిట్ వ్యక్తులకు 'లీజు'కు ఇచ్చే ప్రక్రియలో భాగంగా నేలకొండపల్లి గ్రామంలో ప్రజలకు, ప్రయాణికులకు ఉపయోగపడే స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ స్థలంను ప్రయివేట్ వ్యక్తులకు 10ఏళ్ళ పాటు అంటే 2013 మే 6వతేదీ నుంచి 2023 మే 5వతేదీ వరకు సంభందిత ఆర్‌టిసి అధికారులు అప్పట్లో 'లీజు'కు ఇచ్చారు. ఇందుకు కొన్ని షరతులు కూడా విధించారు. అయినా, సదరు ప్రయివేట్ వ్యక్తులు ఏమాత్రం పాటించిన దాఖలాలు లేవనే ఆరోపణలు విన్పిస్తోన్నాయి. ఆర్‌టిసి బస్టాండ్



స్థలంను పొందిన లీజుదారుడు లైసెన్స్ ఫీజు నెలకు రూ.5వేలు చొప్పున లీజు కాలం నుంచి 3ఏళ్ళ పాటు చెల్లిస్తూ , ఆతర్వాత 4ఏళ్ళ వరకు 10శాతం, ఆతర్వాత 5వ ఏడాదికి 15శాతం, 6వ ఏడాదికి 15శాతం, 7వ సంవత్సరం నుంచి 10వ సంవత్సరం వరకు 25 శాతం లీజు ఫీజు పెంచే విధంగా నిర్ణయించినట్లు సంభందిత ఆర్‌టిసి వర్గాలు తెలిపాయి. అయితే, సదరు టిఎస్ఆర్‌టిసి కార్పోరేషన్‌కు లీజుదారుడు చెల్లింపులు జరపకపోగా, బకాయిలు ఉన్నట్లు తెల్సింది. అంతేకాక, నేలకొండపల్లి గ్రామ పంచాయతీకి కూడా ఫంక్షన్‌హాల్ పన్నుల బకాయిలు ఉన్నట్లు సమాచారం. సదరు లీజుదారుడు తిరిగి బస్టాండ్ స్థలంను లీజుకు తీసుకోవాలని చేసిన అనేక ప్రయత్నాలు తీవ్రంగా బెడిసికొట్టాయని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. నేలకొండపల్లి మండలం కేంద్రంలో ప్రజల అవసరాల కోసం స్థానిక ప్రముఖుడు ఒకరు ఔదార్యంతో గత కొన్నేళ్ళ క్రితం దానంగా ఇచ్చిన స్థలంలో గతంలోని అప్పటి కాంగ్రేస్ ప్రభుత్వం ఆర్‌టిసి బస్టాండ్ నిర్మిస్తే ఆతర్వాత అధికారం లోకి వచ్చిన అప్పటి టిడిపి ప్రభుత్వం అట్టి స్థలంను లీజు పేరిట ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించడం పట్ల స్థానికులు, వివిధ గ్రామాల ప్రజలు అనేక విధాలుగా పోరాటాలు, ఉద్యమాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత పలుమార్లు వివిధ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రయాణికులు రాష్ట్ర మంత్రులకు, స్థానిక శాసనసభ్యుడికి, టిఎస్ఆర్‌టిసి ఎండి సజ్జనార్‌కు పలు దఫాలుగా ఫిర్యాదులు చేసారు.

ఎట్టకేలకు నేలకొండపల్లి లోని ఆర్‌టిసి బస్టాండ్‌లోని ప్రయివేట్ వ్యక్తుల ఆధీనం లోని ఫంక్షన్‌హాల్ స్థలంను సదరు ఆర్‌టిసి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దీంతో నేలకొండపల్లి లోని వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేసున్నారు. బస్టాండ్ స్థలంలోని ప్రయివేట్ లీజుదారుడి కట్టడాలను వెంటనే తొలగించి ప్రయాణికుల సౌకర్యాలు, అవసరాల ఏర్పాటు కోసం బస్టాండ్ స్థలంలో తగిన ఏర్పాట్లు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## మండలంలో 4 పోలింగ్ బూత్‌లు-3,081 మంది ఓటర్‌లు

నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్త:



ఈ నెల 27వ తారీఖున జరుగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంకు జరగనున్న ఎన్నికలకు సంభందించి నేలకొండపల్లి మండల కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య ఆదివారం విలేకరు లకు వెల్లడించారు. ఈ ఎన్నికలలో నేలకొండపల్లి మండలంలోని 3,081 మంది పట్టభద్రులు ఓటర్‌లుగా నమోదై ఉన్నారని ఆయన చెప్పారు. ఇందులో మహిళలు 1,114 మంది, పురుషులు 1,977 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన చెప్పారు. ఈ ఓటర్ల కోసం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ నందు 4 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-1 నందు మహిళలు, పురుషులు 930 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-2 నందు మహిళలు, పురుషులు 719 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-3 నందు 727 మంది, పోలింగ్ బూత్ రూమ్ నెంబర్-4 నందు 705 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు.

## ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరిన ఆంజనేయస్వామి మాలధారులు



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన 40 మంది ఆంజనేయ స్వాములు ఆదివారం ఇరుముడి కట్టుకొని కొండగట్టుకు బయలుదేరి వెళ్లారు. 21 రోజులపాటు కఠిన దీక్షలో ఉండి స్వామివారి దర్శనార్థం గ్రామంలో పడిపూజను నిర్వహించి ఇరుముడి కట్టుకొని బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్, ఆంజనేయ స్వాములు మైసయ్య, జహంగీర్, విటల్, సాయి, బాలరాజు, నరేష్, భాను, బొత్త నవీన్, పిట్టల నవీన్, కుమ్మం సాయి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## దత్తాయిపల్లి గ్రామంలో పద్మశాలి నూతన కమిటీ ఎన్నిక



**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని పద్మశాలి సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మార్కండేయ చేనేత సంక్షేమ సంఘం అధ్యక్షునిగా నల్ల శ్రీరాములు, ఉపాధ్యక్షులుగా బుజ్జ రాజమల్లయ్య, ఎర్రగుంట్ల లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి పెండెం బాల నర్సయ్య, సహాయ కార్యదర్శిలు ఎర్రగుంట్ల గణేష్, చిలుక నాగార్జున, కోశాధికారిగా గుజ్జ లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గుజ్జ రాజయ్య, ఎర్రగుంట తిరుమలేష్, చింతకింది సంతోష్ కుమార్, ఎర్రగుంట్ల బాలకృష్ణ, గుజ్జ నరేష్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నల్ల శ్రీరాములు మాట్లాడుతూ.. సంఘం అభివృద్ధికి తన వంతు సమాయ సహాకారాలు అందించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**



భువనగిరి పట్టణంలోని పాలక ఎస్టేట్‌లో 2002-2003కు చెందిన విజ్ఞాన భారతి హైస్కూల్ పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినీ ఒకరు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ప్రశాంత్ రెడ్డి, మంచాల సృజన్, మట్ట మధు, జిల్లా రమేష్, బాలకృష్ణ, అనిల్, ముచ్చల మనోజ్ కుమార్ యాదవ్, పూజిత, షాలిని, సుధా, సంధ్య, సరిత, మయూరి, అలక్య, అనిత, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల 1998-1999 బ్యాచ్ ఎస్ఎస్‌సి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రఘునాథపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు అందరూ 25 సంవత్సరాల తర్వాత కలయిక విద్యార్థి దశలలోని మధురమైన జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్య నేర్పిన గురువులందరికీ ఆత్మీయ సత్కారం చేసి మరోసారి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి సామూహికంగా భోజనాలు చేసి ఒకే కుటుంబ సభ్యులలాగా సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. కన్న తల్లిదండ్రులు విద్యనే గురువులు పాఠశాల జీవితంలో మర్చిపోలేనివని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ఉన్నతమైన స్థాయిలో ఎదిగిన విద్యార్థులను చూసుకొని ఎంతో గౌరవంగా సంతోషించారు. ఈ సందర్భంగా మృతి చెందిన గురువులకు మొదటగా సంతాపం తెలిపారు. వారికి నివాళులు అర్పించారు. పాల్గొన్న గురువులకు మొదటగా ఘన స్వాగతం పలుకుతూ వేదికపైకి ఆహ్వానించారు.

## బెల్లి లలితక్క ఆశయాలను కొనసాగిస్తాం

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



బెల్లి లలితక్క ఆశయ సాధనకు కృషి చేస్తామని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క 25వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాటనే జీవితంగా మలుచుకొని, చివరి శ్వాస వరకు, స్వరాష్ట్రం కోసం, తెలంగాణ ఆస్తిత్వం కోసం, ఉద్యమించిన వీర వనిత, నిరుపేద కుటుంబంలో పుట్టి పొట్టకూటికోసం పత్తి మిల్లులో పనిచేసి, అక్కడ కార్మికుల హక్కుల కోసం సిఐటియులో చేరి కార్మిక హక్కులను సాధించింది, ఫ్లోరైడ్‌తో బాధపడుతున్న ప్రజలను తన పాట ద్వారా చైతన్యపరిచి, 1996లో ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, బాలు యాదవ్, రాజు, ఐలేష్, నరసింహ యాదవ్, కనకరాజు, ప్రవీన్, బాలరాజు, జీవన్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రిలో చేర్పించి ఆర్థిక సాయం చేసిన గౌటి లక్ష్మణ్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేటలో మృతుల కుటుంబాలకు సాయం చేస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న గౌటే ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్ ఆదివారం తీవ్ర అనారోగ్యానికి గురైన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించి ఆర్థిక సాయం అందించారు. రాజాపేట మండల కేంద్రానికి చెందిన దొంతి మహేష్ అనుకోకుండా బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో అతన్ని గౌటె ఫౌండేషన్ సభ్యులందరూ తీసుకపోయి ఆర్‌విఎం హాస్పిటల్‌లో చేర్పించారు. అంతేకాకుండా రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి మానసిక ధైర్యాన్ని కుటుంబాన్ని నిలిపారు. ఈ కార్యక్రమంలో గౌటె ఫౌండేషన్ చైర్మన్ గౌటే లక్ష్మణ్, సున్నం బట్టి రాజు, కూతురు లింగం, రాజు గౌటే కృష్ణ, కూతురు వినయ్, గౌటే భాస్కర్, గౌటే అరుణ్, దార్ల నరేష్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు గౌటె లక్ష్మణ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.



## నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు

**మఠంపల్లి మే 26 ప్రభాతవార్త**

మఠంపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిసాయి. ఫ్రెండ్ ్స యూత్ ర ఘునాథపాలెం మొదటి స్థానంలో నిలవగా, కానుకమాత మఠంపల్లి టీం రెండవ స్థానంలో నిలిచింది. పాత దొనబండతండా సమరానికి సై యూత్ 3వ స్థానంలో నిలవగా, మఠంపల్లి క్రికెట్ అసోసియేషన్ టీం 4వ స్థానంలో నిలిచింది. ౨ షీల్డ్ అందజేశారు. బాలరాజు, చిట్టిబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో ఆధార్ సిన్హా

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకున్న పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమలు, పీషరీష్ శాఖ స్పెషల్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ తెలంగాణ ఆధార్ సిన్హా ఐఏఎస్ 20 సంవత్సరాల తరువాత లక్ష్మి నరసింహ స్వామివారిని దర్శించుకున్నట్లు తెలిపారు. మంచి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం సంతోషం కలిగింది అన్నారు. యాదాద్రి దేవాలయం చాలా బాగుందని, మంచి సౌకర్యాలు ఉన్నాయని అన్నారు.. వీరి వెంట జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సదానందం, డీడీ డాక్టర్ శ్రావణ్ కుమార్, జిల్లా పీషరీష్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజారామ్, డాక్టర్ శివరామకృష్ణ, శ్రీనివాస్, విజయడైరీ మేనేజర్ మహేష్, రాజు, సురేష్, వెంకటేష్, సతీష్, కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రేగు సిద్ధులు సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల కాలంలో వనం వెంకట్ నర్సు అనారోగ్యంతో మరణించగా ఆదివారం కుటుంబానికి రేగు సిద్ధులు 50 కిలోల బియ్యం అందజేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దోమల బాల పోచయ్య, సిరి పంగ మహేష్, గజ్జల రాజు, వనం నందు, జి.నర్సింలు, పెంట సత్యం, రచ్చ కేశవులు, భాస్కర్, ఆనందం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రేగు సిద్ధులను అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

## తెలంగాణ గాన కోకిల బెల్లి లలితక్క

**రాజాపేట ప్రభాతవార్త:**



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద, తెలంగాణ గాన కోకిల.. బెల్లి లలితక్క 25వ వర్ధంతి సందర్భంగా ఎంఈఎఫ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ ఆదివారం ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాటనే తన జీవితంగా మలుసుకొని చివరి శ్వాస వరకు, తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఎన్‌హెచ్‌ఆర్‌సి, జాతీయ మానవ హక్కుల కమిటీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు సగ్గు లక్ష్మణ్, బెల్లి లలితక్క కుటుంబ సభ్యులు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**-భూపాలపల్లి అసెంబ్లీ పరిధిలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు..**
**-ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్...**
**-పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి**
**-పట్టభద్రులు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



నేడు జరుగబోయే ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు



జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన శాసన మండలి పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి నిర్వహించు విధులపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేశామని, మెటీరియల్ పరిశీలించుకున్న సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లినట్లు తెలిపారు. సోమవారం జరుగనున్న పట్టభద్రుల ఉప ఎన్నికలలో జిల్లాలో 8 వేల మంది పురుషులు, 4535 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారని ఆయన తెలిపారు. పోలింగ్ ప్రక్రియ నిర్వహణలో 19 మంది పీఓలు, మంది ఏపీవోలు, 38 మంది ఓపీఒలు, 19 మైక్రో అబ్జర్వర్స్, నలుగురు సెక్టార్ అధికారులు, నలుగురు రూట్ అధికారులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఐదు వాహనాల్లో పటిష్ట పోలీస్ భద్రత మధ్య ఐదు వాహనాల్లో పోలింగ్ మెటీరియల్ పోలింగ్ కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. నేడు ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించాలని రాత్రికి పోలింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉదయం 7 గంటలకు ఏజంట్లు సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, తదుపరి సీల్ వేసి పోలింగ్ ప్రారంభించాలని, ఆయన స్పష్టం చేశారు. ఓటు హక్కు వినియోగం రహస్య పద్దతిలో జరుగుతుందని, బహిర్గతం చేయడం నిషేదమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, మారణాయుధాలు, నీళ్ల బాటిల్స్ నిషేదమని తెలిపారు. ఓటు హక్కు వినియోగంలో బాలెట్ ఫోటోలు తీయడం నేరమని ఆయన తెలిపారు. ఓటర్లు పిఓ ఇచ్చిన వాయిలెట్ కలర్‌పెన్ తో మాత్రమే నంబర్లు వేయాలని ఆయన సూచించారు. బరిలో 52 మంది అభ్యర్థులు ఉన్నారని ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్ళీ ఇంకొకరికి ఇవ్వకూడదని అలా ఇస్తే ఈ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 7 మండలాలలో 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్, సిసి కెమెరాలు ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్లు అందుబాటులో ఉంచామని అన్నారు. పోలింగ్ ప్రక్రియ. ముగిసిన తదుపరి మెటీరియల్ ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఫారం 16, పిఓ డైరీ పక్కాగా వ్రాయాలని తెలిపారు. ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక ఇవ్వాలని, పోలింగ్ ముగిసిన తదుపరి పురుషులు, మహిళా ఓటర్లు పై నివేదిక ఇవ్వాలని పిఓలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణ రావు, డిఆర్డిఓ నరేష్, సిపిఓ శామ్యూల్, మత్స్య శాఖ అధికారి అవినాష్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,మే26,ప్రభాతవార్త*



నేడు జరుగబోయే నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్‌లోని ఫాతిమా హైస్కూల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్స‌ల్ టోప్పో, డేవిడ్‌లతో కలసి పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు కొనసాగుతుందన్నారు. జిల్లాలోని పట్టభద్రులందరు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎలా ఓటు వేయాలనే సమాచారాన్ని తెలిపే బ్యానర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రత్యేకమైన పెన్నును ఉపయోగించి ఓటు వేయాలని సూచించారు. జిల్లాలో 18మండల కేంద్రాల్లో 36పోలింగ్ కేంద్రాలకు డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. 8రూట్లలో 8మంది సెక్టోరియల్ అధి కారులను నియ మించడం జరిగిందని, 39మంది ప్రిసైడింగ్ అధికారులు, ఏపివోలు, ఓపివోలు, 137మంది పోలింగ్ అధి కారులు, 40మంది మైక్రో అబ్జర్వర్‌లను నియ మించడం జరిగింద న్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 34933 ఓటర్లు ఉండగా అందులో 22948 మంది పురుషులు, 11985మంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క ఓటరు తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో అలివేలు, తహశీల్దారు భగవాన్‌రెడ్డి, పోలింగ్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ యంత్రాంగంపాల్గొన్నారు.

# పోలింగ్‌కు సర్వం సన్నద్ధం

**- పోలింగ్ కేంద్రాలకు పోస్టల్ బ్యాలెట్‌ల పంపిణీ**

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఈనెల 27న నిర్వహించే వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సన్నద్దమైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఆదివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్‌ల డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పర్యవేక్షించారు. ఈసందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కోసం నిర్వహించిన కౌంటర్‌లను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీ సరళిని నిశితంగా పర్యవేక్షించి పీఓలు, ఏపీఓలు, ఓపీఓలతో కూడిన బృందాల గురించి ఆరా తీశారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్‌లను, ఓటింగ్ కంపార్ట్మెంట్‌లను, ఇతర సంబంధిత ఎన్నికల సామాగ్రిని పరిశీలించి పోలింగ్ సిబ్బంది తగిన జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పోలింగ్ అధికారులు, సిబ్బంది పోలింగ్ సామాగ్రిని సరిచూసుకోవాలని, చెక్‌లిస్ట్ ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రిని అత్యంత జాగ్రత్తగా పరిశీలించుకొని తీసుకెళ్లాలని వివరించారు. అదేవిధంగా పోస్టల్ బాక్సులను తనిఖీ చేసి పీఎస్‌ల వారీగా తమకు కేటాయించిన వాటిని ఎంతో జాగ్రత్తగా తీసుకెళ్లాలని సిబ్బందికి సూచించారు. సెక్టార్ అధికారులు ఐదుగురు, రూట్ అధికారులు ఐదుగురిని విధుల్లో కేటాయించినట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రభుత్వ వాహనాల్లోకి పోలింగ్ సామాగ్రి తరలింపు ప్రక్రియను తనిఖీచేసి పోలింగ్ సిబ్బందితో పాటు ఎస్కార్ట్ వాహనాలతో సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ అధికారులు, సంబంధిత ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట భద్రత...

**-భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు**

*గణపురం, మే 26, ప్రభాతవార్త*



మండలంలోని ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు చేద్దామని డిఎస్పి సంపత్ రావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల కేంద్రాలను డి.ఎస్.పి అధికారులతో కలిసి పరిశీ లించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు పెన్నులు సెల్ ఫోన్లో లోపలికి అనుమతి లేదని సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉందని ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం తహసిల్దార్ మురళీధర్ రావు ఎస్ఐ మచ్చ సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

## కేసీఆర్ జనరేటర్లతో సభలు పెట్టి..కరెంట్ పోయిందంటూ దుష్ప్రచారం చేశారు

**-ఎంజీఎంలో కరెంట్ పోయిందంటూ తప్పుడు ప్రచారం చేశారు.**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు**

*కాటారం, మే 26, ప్రభాతవార్త*



రికార్డు స్థాయిలో వినియోగం పెరిగినా విద్యుత్ సప్లయ్ చేశామని, బీఆర్ఎస్ పాలనలోనే ఎంజీఎంలో ఎలుకలు పేషేంట్ల కాళ్లు కొరికిన విషయం మరిచి పోయారా అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ లతో కలిసి సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పరిపాలనను గాడిన పెట్టే పనిలో కాంగ్రెస్ ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు మేం చేయకుండా ముందుకెళ్తున్నామన్నారు. మేడిగడ్డపై విపక్షాలు కూడా సలహాలు ఇవ్వాలని కోరామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

## పట్టభద్రులు ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జిల్లాలోని పట్టభద్రులు తమ ఓటుహక్కును తప్పని సరిగా సద్విని యోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలి పారు. ఆదివారం ఓటరు గుర్తింపు కార్డు లేకుంటే 12రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒక దానిని చూపెట్టి తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిక్ కార్డు లేని వారు ఆధార్‌కార్డు, ఎంజీఎన్ఆర్ఈజీఏ జాబ్‌కార్డు, బ్యాంకు, పోస్టాఫీసు వారిచే జారీచేసిన పాస్‌పుస్తకాలు, కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసిన ఆరోగ్యభీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఎన్పీఆర్‌కింద ఆర్జీఐ జారీచేసిన స్మార్ట్‌కార్డు, పాస్‌పోర్టు, ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పీఎస్‌యూలు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీచేసిన ఐడీ కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డులలో ఏదో ఒకదానితో ఓటువేయవచ్చునని తెలిపారు. జిల్లాలోని పట్టభద్రుల ఓటర్లు సమయం కేటాయించి తమ ఓటుహక్కును విధిగా బాధ్యతాయుతంగా పోలింగ్‌రోజు ఈనెల 27న వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు.